

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



**సమష్టి పోరాటంతోనే క్యాన్సర్ నియంత్రణ**

4

## ఉగాదినుంచే పీ–4

- అధికార్లూ.. సన్నద్ధంకండి!
- కొత్త విధానంపై ప్రజాభిప్రాయ సేకరణకు పోర్టల్
- సమీక్షలో సీఎం నారా చంద్రబాబు స్పష్టీకరణ



పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాదినుంచి ప్రారంభిచనున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు.

2



ఆదాయార్జన శాఖలపై సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష. హాజరైన ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖల అధికారులు.

2

# ఆదాయంపైనే ఫోకస్

- సరికొత్త విధానాలతో ప్రభుత్వ ఆదాయం పెంచండి
- పన్ను ఎగవేతలను ఉపేక్షించవద్దు
- అలాగని వ్యాపారులపై వేధింపులు వద్దు
- ఆదాయార్జన శాఖల పనితీరు మెరుగుపడాలి
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

"వైసీపీ విధ్వంసం నుంచి రాష్ట్రం మళ్లీ జవసత్వాలు కూడదీసుకోవాలంటే.. ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలి. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలకు పదునుపెట్టండి. ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో రొటీన్ పని విధానంతో ఫలితాలు రాబట్టడం అసాధ్యం. వినూత్నంగా ఆలోచించండి. టెక్నాలజీ వాడకం ద్వారా రెవిన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచండి. పన్ను వసూళ్లలో నూరుశాతం ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికతో అడుగులు ముందుకేయండి."

# ఏపీకి 'ఏఐ'నివ్వండి!

- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌కు ప్రతిపాదన
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి
- విశాఖలో డేటా సిటీ ఏర్పాటుకు సహకరించండి
- డేటా సిటీలకు సింగిల్ విండో విధానంలో అనుమతులు
- మంగళగిరి నిరుపయోగ రైల్వే భూముల్లో 800 పేద కుటుంబాలు
- ఆ భూమి రాష్ట్రానికి ఇస్తే వారికి శాశ్వత పట్టాలిస్తాం



3

**సమష్టి కృషితో రాష్ట్రానికి మేలు**

3





2

## బాబు పాలనలో రాష్ట్రం సుభిక్షం

- ప్రభుత్వ కార్యక్రమాలన్నీ విజయవతమవుతాయి
- ఐటీ ఉన్నచోటా సంస్కృతి వెల్లివిరియాన్నది సీఎం ఆకాంక్ష
- ఆ మేరకే మాదాపూర్‌లో అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు
- అవధానం బతకాలని నన్ను ప్రోత్సహించింది చంద్రబాబే
- సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ వెల్లడి
- ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మాడుగుల



## చిన్నశేషవాహనంపై శ్రీ మలయప్ప చిద్విలాసం

తిరుమలలో మంగళవారం రథసప్తమి ఉత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. సప్తవాహనాలపై శ్రీ మలయప్ప స్వామి మాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

6

## ఎడాపెడా.. ఎక్కించేస్తున్నారు!

- అక్రమ వలసలపై డొనాల్డ్ ట్రంప్ కొరడా
- ఎంతమంది భారతీయులపై ప్రభావం?
- అసలు.. భారత్ ఏమంటోంది?
- అక్రమ వలసదారుల 'బహిష్కరణ'కు భారీ ఖర్చు



13

# ఆదాయంపైనే ఫోకస్

- సరికొత్త విధానాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు పెంచాలి
- పన్ను ఎగవేతలను ఉపేక్షించవద్దు
- అలాగని వ్యాపారులపై వేధింపులు వద్దు
- ఆదాయార్జన శాఖల పనితీరు మెరుగుపడాలి
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం



అమరావతి (చైతన్య రథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పనితీరుతో, సాధారణ లక్ష్యాలతో రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావని... వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సీఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవిన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సీఎం సూచించారు. వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సీఎం మాట్లాడుతూ... ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలాగని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సీఎం సూచించారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

## ఇప్పటికే గాడిన పడాలి

సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని... దీన్ని దృష్టిలో పెట్టుకుని రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సీఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని... ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని... ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం వినా మరో మార్గం లేదని సీఎం అన్నారు. కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని,16వ ఆర్థికసంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాలపాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సీఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సీఎం సూచించారు.

## రాష్ట్ర రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1,02,154 కోట్లు

రెవెన్యూ రాబడులపై అధికారులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు రాగా... ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41,382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు. ఇకపోతే మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సీఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సీఎం అన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తి-వాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మొత్తంమ్మీద 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు.

ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని... అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలు చూపాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉగాది నుంచే పీ4



- అధికారులూ సన్నద్ధంకండి
- కొత్త విధానంపై ప్రజాభిప్రాయ సేకరణకు పోర్టల్
- సమీక్షలో సీఎం నారా చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాదినుంచి ప్రారంభిచనున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20శాతం మందికి చేయూత నివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందించేందుకు ప్రజలనుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నతస్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని... వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి... వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామికవేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని... అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి... ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాబు పాలన సుభిక్షం

- ప్రభుత్వ కార్యక్రమాలన్నీ విజయవతమవుతాయి
- ఐటీ ఉన్నచోటా సంస్కృతి వెల్లివిరియాలన్నది సీఎం ఆకాంక్ష
- ఆ మేరకే మాదాపూర్‌లో అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు
- అవధానం బతకాలని నన్ను ప్రోత్సహించింది చంద్రబాబే
- సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ వెల్లడి
- ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మాడుగుల




అమరావతి (చైతన్య రథం): దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపున్న నేత లేరని ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు, మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను కొనియాడారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందని... ఆయన ముందు చూపు లక్షలమంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు. ఈ ప్రాంతమంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది. దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు. అలాంటి ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి. ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారని నాగఫణి శర్మ అన్నారు. పెద్దపెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్టు నాగఫణి శర్మ తెలిపారు. మాడుగుల నాగఫణి శర్మ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ.... చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని... ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షమవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని... ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయన్నారు. అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రిని ఈమేరకు ఆయన ఆశీర్వదించారు. పద్మశ్రీ వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు... ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు.

చైతన్యరథం

## ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్..

# ఏపీలో ఏర్పాటు చేయండి



- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి
- విశాఖలో డేటా సిటీ ఏర్పాటుకు సహకరించండి
- డేటా సిటీలకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇవ్వండి
- మంగళగిరిలో నిరుపయోగ రైల్వే భూముల్లో 800 పేద కుటుంబాలు
- ఆ భూమి రాష్ట్రానికి ఇస్తే వారికి శాశ్వత పట్టాలిస్తాం

న్యూఢిల్లీ (చైతన్యరథం): ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఢిల్లీలోని రైల్ భవన్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మంత్రి లోకేష్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రైల్వే బడ్జెట్‌లో ఏపీకి అత్యధికంగా కేటాయింపులు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మంగళగిరి చేనేతశాలువాతో మంత్రి లోకేష్ సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ,ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, నూతనంగా తీసుకొచ్చిన పాలసీల గురించి కేంద్ర మంత్రికి లోకేష్ వివరించారు. ఏపీలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానంలో త్వరితగతిన అనుమతులు ఇవ్వడమే కాకుండా, ప్రాజెక్టులు త్వరితగతిన ఏర్పాటయ్యే విధంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు చర్యలు తీసుకుంటున్నామని లోకేష్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో రాబోతున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో తాము ఏర్పాటు చేయాలనుకుంటున్న డేటా సిటీకి సహకరించాలని మంత్రి లోకేష్ కోరారు.

### సులభతరంగా అనుమతులు..

ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్ విప్లవంతో డేటా సిటీలకు పెద్దఎత్తున డిమాండ్ రాబోతుంది. ఏఐతో వస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుంటూ డేటా సిటీల ఏర్పాటుకు అవసరమైన ప్రత్యేక పాలసీల రూపకల్పన, సింగిల్ విండో పద్ధతిలో కేంద్రం నుండి అనుమతులు సులభతరం చేయాలి. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుకు సహకారం అందించండి.డేటా సిటీలు, ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుతో ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి, ఇందుకు మీ సహకారం అవసరం. 2047కి 30 ట్రిలియన్ డాలర్లకు దేశ ఆర్థిక వ్యవస్థ చేరాలన్నది ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం. కేంద్ర సహకారంతో ఏఐ రంగంలో రాబోతున్న అవకాశాలు అందిపుచ్చుకొని వికసిత్ భారత్ లక్ష్యంలో ఏపీ భాగస్వామి అవుతుంది. ఐదేళ్ల లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

మంగళగిరిలో ఎన్నో ఏళ్లుగా 800 నిరుపేద కుటుంబాలు నిరుపయోగంగా ఉన్న రైల్వే భూముల్లో నివసిస్తున్నారు. మానవతా దృక్పథంతో ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించండి. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేస్తామని... కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మంత్రి లోకేష్ కోరారు.లోకేష్ అభ్యర్థనల పట్ల కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని విషయాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





# ఇక ముందూ.. ఇదే పంథా కొనసాగిద్దాం



- సమష్టి కృషితో రాష్ట్రానికి మేలు
- కేంద్ర మంత్రులు, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్
- ఢిల్లీలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



న్యూఢిల్లీ (చైతన్యరథం): కూటమి నేతలు కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇకముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్‌ను మంగళవారం కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, రాజధాని అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్‌కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని లోకేష్ అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్ తో సహా అనే సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని లోకేష్ అన్నారు.

### ఢిల్లీ విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు ఎంపీల ఘనస్వాగతం



ఢిల్లీ: రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే ప్రాజెక్టులకు రూ.9,417 కోట్లు కేటాయించినందుకు కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, రైల్వే, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై ధన్యవాదాలు తెలిపేందుకు ఢిల్లీ విచ్చేసిన ఏపీ విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌కి మంగళవారం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. విజయవాడ, ఏలూరు, అమలాపురం ఎంపీలు కేశినేని శివనాథ్(చిన్ని), పుట్టా మహేష్‌కుమార్, గంటి హరీష్ మధుర్, రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌లు ఢిల్లీ విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

- రాష్ట్రాభివృద్ధి కోసం పెద్దల సభకు పంపించాలి
- ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం శ్రమిస్తున్నాం
- సభకు రాని వైసీపీ నేతల వల్ల రాష్ట్రానికే నష్టం
- పోలవరం, అమరావతిని నాశనం చేశారు
- జగన్‌రెడ్డి విషప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



భీమవరం(చైతన్యరథం): ఏపీ అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఉమ్మడిగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ భీమవరంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని రాజశేఖర్ విజయానికి క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. రాష్ట్రంలో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలన్నా..పూర్వవైభవం రావాలన్నా కూటమి అభ్యర్థులు విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడు నెలల క్రితం ఎంత ఉత్సాహంగా ఓటుహక్కు వినియోగించుకున్నారో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై చర్చించే శాసనసభకు వైసీపీ నేతలు రాకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్థానిక నేతలు ఈ ఎన్నికలను బాధ్యతగా తీసుకుని సమన్వయంతో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

**పోలవరాన్ని ఉద్దేశపూర్వకంగానే ఆపేశారు..**

రాష్ట్రం అభివృద్ధి చెందే ప్రతి అవకాశాన్ని జగన్‌రెడ్డి కాలరాశాడని మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల టీడీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్ 70 శాతం పూర్తి అయితే జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఉద్దేశ పూర్వకంగానే నిర్మాణాన్ని జాప్యం చేసి వికృతానందం పొందాడని ధ్వజమెత్తారు. పోలవరం పూర్తయితే వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందేదని వివరించారు.

రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. అన్ని వ్యవస్థలనూ జగన్ సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసిన వైసీపీ నేతలు ఇప్పుడు మీడియా సాక్షిగా తప్పుడు ప్రచారాలకు తెగబడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ ఏడు నెలల అభివృద్ధిపై జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మవద్దని హితవు పలికారు. దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని.. కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి మరలా రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తుందని వెల్లడించారు. ఏడు నెలల కాలంలో సంక్షేమ పెన్షన్ల పెంపుతో పాటు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్నార్తులకు అన్న క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన భోజనం, వందల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లకు మరమ్మతులు వంటివి ఎన్నో చేశామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయులను అందుబాటు లోకి తీసుకు వచ్చి విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు.

అదే సమయంలో జగన్మోహన్‌రెడ్డి బ్యాచ్ చేస్తున్న విషప్రచారాలు, అసత్యాలను కూటమి కుటుంబసభ్యులు, ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లాలో క్యాన్సర్ డే కేర్ సెంటర్

- కేంద్రం సహకారంతో మూడేళ్లలో ఏర్పాటు
- సమష్టి పోరాటంతోనే నియంత్రణ సాధ్యం
- 1500 బృందాలతో రాష్ట్రంలో నిర్ధారణ పరీక్షలు
- ఇప్పటివరకు 66 వేల మంది అనుమానితులు
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



తిరుపతి(చైతన్యరథం): ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సమష్టి పోరాటంతోనే క్యాన్సర్ మహమ్మారిని నియంత్రించడం సాధ్యమవుతుందని వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తిరుపతిలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి ప్రపంచంలోని అన్ని దేశాలకూ పెను సవాల్‌గా మారిందన్నారు.

ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలలో 17.5 శాతం మేర కేవలం క్యాన్సర్ కారణంగానే సంభవిస్తున్నాయని వివరించారు. ఏపీలో 9.93 శాతం మేర క్యాన్సర్ మరణాలు నమోదవుతున్నాయని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన లేకపోవటం, నివారణ చర్యలు చేపట్టకపోవటం, ముందస్తు పరీక్షలు నిర్వహించకపోవటం, సరైన చికిత్స అందకపోవటం ఇందుకు కారణాలుగా భావిస్తున్నామని చెప్పారు. వ్యాధిపై అవగాహన లేని కారణంగా ప్రజలు ఆర్థికంగా చితికిపోయి ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, క్యాన్సర్ వచ్చిన వారిలో 65 శాతానికి పైగా సరైన చికిత్స ద్వారా వ్యాధిని తగ్గించుకుని పునరుజ్జీవం పొందుతున్నారన్న విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జన్యుపరమైన క్యాన్సర్‌కు తప్ప ఇతర రకాలైన క్యాన్సర్ వ్యాధులకు ప్రస్తుతం చికిత్స అందుబాటులో ఉందన్నారు. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి క్యాన్సర్ మరణాలను తగ్గించే లక్ష్యంతో ఏటా ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినంగా పాటిస్తున్నామని వివరించారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు వైద్య పరీక్షలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నాయని చెప్పారు. గత నవంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల మందికి పైగా ప్రజలకు క్యాన్సర్ ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానంగా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వ్యాధులకు ప్రస్తుతం ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దానికి అనుగుణంగా 1500 బృందాలను నియమించినట్లు చెప్పారు. ఇందులో 155 మంది సూపర్ స్పెషలిస్టులు, 238 మంది స్పెషలిస్టులు, 4 వేల మంది ఏఎన్ఎంలు, 4 వేల మంది వైద్యాధికారులు, 18 వేల మంది ఆరోగ్య కార్యకర్తలను బృందాలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఉచిత క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఇప్పటివరకూ 71 లక్షల మందికి పైగా పరీక్షలు నిర్వహించగా ఇందులో 66 వేల మంది అనుమానితులుగా తేలారన్నారు. వీరిని బోధనా ఆస్పత్రులకు చెందిన ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లకు రిఫర్ చేశామని తెలిపారు. అక్కడ వారికి వ్యాధి సోకిందా లేదా అన్న విషయాన్ని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారిస్తాంని వివరించారు. దీనికోసం ప్రతి ఆస్పత్రిలో ప్రతి మంగళ, గురువారాలలో గ్రీన్ ఛానల్‌ను ఏర్పాటు చేసి రద్దీని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. క్యాన్సర్‌పై అవగాహన లేకపోవటం వల్ల ప్రజలు అనేక ప్రాంతాల్లో ఈ పరీక్షలకు ముందుకు రావటం లేదని తెలిపారు. ప్రతి మహిళా రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని, అదేవిధంగా 30 ఏళ్లు దాటిన మహిళలు సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. క్యాన్సర్ వ్యాధిని జయించిన సినీనటి గౌతమి ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సహకరిస్తానని ప్రభుత్వానికి చెప్పారని, ఇందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వివరించారు. జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పుల ద్వారా క్యాన్సర్ వ్యాధిని మనం నియంత్రించుకోవచ్చని తెలిపారు. రాబోయే మూడేళ్ల కాలంలో ప్రతి జిల్లాలోనూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో క్యాన్సర్ డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

చైతన్యరథం

# రాష్ట్ర పండుగగా రథసప్తమి

- అరసవెల్లి సూర్య దేవాలయం నుంచి శ్రీకారం
- పురాతన ఆలయాలకు పూర్వవైభవం తెస్తాం
- శైవక్షేత్రాల్లో మహాశివరాత్రికి విస్తత ఏర్పాట్లు
- నెల్లూరులో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు
- మూలాపేట శివాలయం అభివృద్ధికి చర్యలు
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు(చైతన్యరథం): సమస్త మానవళికి వెలుగులు ప్రసాదించే సూర్య భగవా నుడికి అత్యంత ప్రీతికరమైన రథసప్తమిని రాష్ట్ర పండుగగా ప్రకటించినట్లు దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు మూలాపేట మూలస్థానేశ్వరస్వామి ఆలయాన్ని మంత్రి సందర్శించి మహాశివుడిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంత రం ఆలయంలోని సూర్యభగవానుడిని దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజల్లో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అరసవెల్లిలోని ప్రముఖ సూర్య భగవానుడి ఆలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రథసప్తమి వేడుకలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అరసవెల్లిలో ముఖ్య మంత్రి పట్టువస్త్రాలు సమర్పించాల్సి ఉండగా ఆ ప్రాంతంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున దేవాదాయశాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రభుత్వ లాంఛనాలతో పట్టువస్త్రాలు సమ ర్పించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఘనంగా రథసప్తమి పూజా కార్యక్రమాలను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఆలయాలను పూర్తిగా విస్మరించిందని, తమ ప్రభుత్వం ఆలయాల పవిత్రత, సనాతన ధర్మం పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పురాతన ఆలయాలను ఆగమ శాస్త్రం ప్రకారం పునర్నిర్మించి పూర్వవైభవానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. నెల్లూరు జిల్లాలో 18 ప్రసిద్ధ ఆలయాల పునర్నిర్మాణానికి రూ.38 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినాన్ని అన్ని ప్రముఖ శైవక్షేత్రా ల్లో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు విస్తతమైన ఏర్పాట్లు చేపట్టేలా అధికారుల కు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, శ్రీశైలం, మహానంది, కోట ప్పకొండ మొదలైన ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా, భక్తులందరూ సం తృప్తికరంగా మహాదేవుడిని దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు మూలాపేట శివాలయంతో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందన్న మంత్రి, ప్రతి ఏటా రథసప్తమి పూజలను తమ కుటుంబం ఆధ్వర్యంలో ఉభయదాత లుగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే, పురపా లక శాఖ మంత్రి నారాయణతో కలిసి శివాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం పురాతన రాతి కట్టడాలకు రంగు వేసి వాటి రూపుకోల్పోయేలా చేసిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో అన్ని ఆల యాల్లోని రాతి కట్టడాలను యధావిధిగా ఉంచేలా రంగులను తొలగించి పూర్వం ఎలా ఉన్నాయో అదేవిధంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు మన ఆలయాల విశిష్టత, చరిత్ర తెలిసేలా వేదాలు, ఆగమ శాస్త్రాలను తప్పకుండా పాటిస్తూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఆలయాల పూర్వవైభవానికి దృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి చెప్పారు. ఆ ఆదిత్యుని దివ్యతేజోవంతమైన వెలుగులతో ప్రతిఒక్కరి జీవితం ఆనందమయం కావా లని, ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలందరిపై సూర్యభగవానుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. తొలుత శివాలయానికి విచ్చేసిన మంత్రి ఆనంకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచన మండపంలో మంత్రిని ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషన ర్లు కోవూరు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసరావు, ఈవో అర్వభూమి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు జగన్‌రెడ్డి అన్యాయం

- మద్యం షాపులపై పిటిషన్లు దుర్మార్గం
- ఉపాధి లేకుండా నోట్లో మట్టికొట్టారు
- వారు బాగుపడితే ఓర్చుకోలేరా?
- బీసీల ద్రోహి అనడానికిదే నిదర్శనం
- వారి సంక్షేమం టీడీపీతోనే సాధ్యం
- గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి



మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు రాష్ట్రంలో 330 మద్యం షాపులు ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుంటే వైసీపీ హైకోర్టులో దాదాపు 35 రిట్ పిటిషన్లు వేసి అడ్డుకోవాలని చూడటం దుర్మార్గమని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం గీత కార్మికులకు జీవో 13 తెచ్చి రాష్ట్రంలోని 3,396 వైన్ షాపుల్లో 10 శాతం గీత కులాలకు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ నిర్ణయం వల్ల గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, యాత లాంటి ఉపకులాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. 10 శాతం అనగా 330 దుకాణాలు కల్లుగీత కార్మికులకు ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనేదే ప్రభు త్వ ఉద్దేశమని వివరించారు. కల్లు గీత వృత్తి చేసుకునే వారు వైసీపీ హయాంలో ఇబ్బం దులపాలు కావడంతో ఎన్నికలకు ముందు ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు 330 మద్యం షాపుల ఫీజులో కూడా 50 శాతం రాయితీ ఇచ్చినట్లు చెప్పారు. 330 మద్యం షాపులు కల్లుగీత కార్మికులకు ఇవ్వడం మింగుడుపడని వైసీపీ... హైకోర్టులో దాదాపు 35 రిట్ పిటిషన్లు వేసి అడ్డుకోవాలని చూడటం దుర్మార్గమని మండిపడ్డారు. గీత కార్మి కులు ఆర్థికంగా బలోపేతం కాకూడదా? వారు ఆర్థికంగా ముందుకెళితే వైసీపీకి వచ్చిన నష్టమేంటి? అని ప్రశ్నించారు. బీసీ కులాలన్నీ కలిసి వైసీపీని ఇంట్లో కూర్చోబెట్టినా సిగ్గు, ఇంగిత జ్ఞానం లేదని దుయ్యబట్టారు. వైఎస్సార్ హయాం నుంచి కూడా అసలు బీసీ కులాలంటేనే గిట్టదని.. జగన్ సైతం బీసీ కులాలను పట్టించుకోలేదన్నారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపించాక బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశా రు. ఆ తరువాత చంద్రబాబు దాన్ని 33 శాతం చేస్తే జగన్ వచ్చాక అది కాస్త 23 శాతం చేసి 10 శాతం రిజర్వేషన్ పోగొట్టాడని.. బీసీలంటే ఆయనకు గిట్టదని తేటతెల్లమైంద న్నారు. జగన్ చర్యలతో 16 వేల మందికి పైగా బీసీలు రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా వచ్చిన పదవులను కోల్పోయారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో గీసేవాడిదే చెట్టు అనేలా ఉండేది..జగన్ అధికారంలోకి వచ్చాక దోచుకున్న వాడిదే పాలసీ అన్న విధంగా మార్చారని ధ్వజమెత్తారు.

కల్లుగీత కార్మికులను తగ్గించి తప్పుడు లెక్కలు

రెండు లక్షల మంది కల్లు గీత పనిపై ఆధారపడి జీవిస్తుంటే 90 వేల మంది మాత్రమే ఉన్నారని తప్పుడు లెక్కలు చూపారు. జగన్ తెచ్చిన చీప్ లిక్కర్ పాలసీ వల్ల గీత కార్మికులందరూ రోడ్డున పడ్డారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు చీప్ లిక్కర్ తాగి 50 వేలమంది దాకా చనిపోయారు. 35 లక్షల మంది కిడ్నీ, లివర్‌లు దెబ్బతిని పక్షపాతం వచ్చి రోగాల బారిన పడ్డారు. బడుగు, బలహీన వర్గాలంటే జగన్‌కు కక్ష. జగన్ అధికారంలోకి రాక ముందు తాను అధికారంలోకి వస్తే కల్లు గీస్తూ చెట్టుపై నుంచి ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షలిస్తానని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వలేదు. 55 మంది చనిపోతే ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వలేదు. 2014-19 మధ్యలో చంద్రన్న బీమా కింద ఎవరికి అపకారం జరిగినా గీత కార్మికులతో పాటు అసంఘటిత కార్మిక రంగంలోని ప్రతి వ్యక్తికి రూ.5 లక్షలు చంద్రన్న బీమా కింద చంద్రబాబు ఆనాడు ముఖ్య మంత్రిగా ఇచ్చారు. జగన్ ఏం ఇచ్చాడో చెప్పాలి. వైఎస్సార్ వంద మీటర్ల పట్టణ పరిధి లో షాపులు ఉండకూడదనడంతో గీత వృత్తి చేసుకునేవారు అనేకమంది రోడ్డున పడ్డారు. 55 అంటే నీవు వంద మీటర్ల పరిధిలో ఉండకూడదని అధికారంలోకి వచ్చి దాదాపు 4 వేల కల్లు దుకాణాలు మూయించారు. మీరు బీసీల వ్యతిరేకి అని చెప్పడానికి ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలి? వైసీపీ హయాంలో కొవిడ్ సమయంలో కల్లుగీత కార్మికులు చెట్టెక్కి కల్లు గీసుకుంటుంటే ఎక్సైజ్ వారిచేత అక్రమ కేసులు పెట్టించారు. కల్లు కుండలు పగులగొట్టించారు. గీత కార్మికులను జైల్లో పెట్టారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ప్లాన్ చేసి నీ మనుషులకు చెప్పి ఈ పనులు చేయించడం అన్యాయం. కల్లుగీత కార్మికుల నోటిలో మన్ను కొట్టి వారిని గాలికొదిలేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా రంపచోడవరం వద్ద పందిరి మామిడి అనే గ్రామంలో 60 ఎకరాల్లో తాటి పరిశోధనా కేంద్రాన్ని పెట్టి గీత కార్మికుల భవిష్యత్తులో వెలుగులు నింపారు. కల్లుతో పాటు నీరను తీసే కార్మికులకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టారు. తాటి నీర క్యాన్సర్‌ను నిరోధిస్తుంది.. తాటి ఉత్ప త్తులు రావాలి, తాటి బెల్లం తయారు కావాలి అని వారిని ప్రోత్సహించారు. నేడు జగన్‌రె డ్డి కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం తరపున వచ్చే పథకాలను చెడగొడుతు న్నారు. ఇలా చేస్తే రాష్ట్రం నుంచే పంపించేస్తాం..ఆ 11 సీట్లు కూడా లేకుండా చేస్తాం.. ఆ సత్తా బీసీలకు ఉంది ఖబడ్దార్..బీసీల జోలికి రావద్దు..వారికి వచ్చే కొద్ది అవకాశాలను కాలరాయొద్దని హితవుపలికారు. బీసీల శ్రేయోభిలాషి, బీసీల సంక్షేమం కోరుకునేది చంద్రబాబు అయితే...బీసీల ద్రోహి, బీసీల వ్యతిరేకి జగన్ అని ధ్వజమెత్తారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గెలుపునకు

# కలిసికట్టుగా కృషి చేయాలి

- కృష్ణా జిల్లా నాయకులకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సుభాష్ పిలుపు
- ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహంపై నేతల సమావేశం
- హాజరైన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కూటమి నాయకులు
- ఆలపాటి రాజా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి సుభాష్ దిశానిర్దేశం




మచిలీపట్నం (చైతన్యరథం): త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా విజయానికి నాయకులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు ఇచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం కూటమి నాయకుల సమావేశం జరిగింది.

మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్పడానికి అన్ని వర్గాల ప్రజలు ఏకమై కూటమికి ఘన విజయం అందించారన్నారు. అదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజాకు ఘన విజయం దక్కేలా కూటమి నాయకులు కృషి చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం.. నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, కార్మికులు, అన్ని వర్గాలకు తీరని అన్యాయం చేసిందన్నారు. విజనరీ నాయకుడు, సీఎం చంద్రబాబు ద్వారానే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే, పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు తీయిస్తున్నారన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిర్విరామంగా కృషి చేస్తున్నారని మంత్రి కొనియాడారు. రాష్ట్ర రాజధాని అభివృద్ధి చెందాలన్నా, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్నా అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా విజయాన్ని ప్రతి ఒక్కరూ సమష్టి బాధ్యతగా తీసుకోవాలని, ఓటర్లుగా ఉన్న ఉపాధ్యాయులను కూటమి నేతలు కలిసి ఆలపాటి రాజా గెలుపునకు చిత్తశుద్ధితో కృషి చేయాలని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యేలు వెనిగళ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్ కార్పొరేషన్ ఛైర్మన్లు కొమ్మారెడ్డి పట్టాభిరాం, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, గోనుగుంట్ల కోటేశ్వరరావు, గొట్టిముక్కల రఘు, ముడ ఛైర్మన్ మట్టా ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజాబాబు, జనసేన ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో..

# ఆలపాటి ఘనవిజయం తథ్యం

- ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ ఉద్ఘాటన
- ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం



గుంటూరు (చైతన్యరథం): ఉమ్మడి గుంటూరు, కృష్ణా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఘన విజయం ఖాయమని ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఉద్ఘాటించారు. ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే భారీ మెజారిటీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమని చెప్పారు. కృష్ణా,గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం ప్రచార బాధ్యతలను నూకసాని బాలాజీకి టీడీపీ అధిష్ఠానం అప్పగించింది. ఈ నేపథ్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గానికి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడి హోదాలో మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్‌తో ఆయన కార్యాలయంలో భేటీ అయిన నూకసాని బాలాజీ, అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారనడానికి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడమే నిదర్శనమన్నారు. తనకున్న సమాచారం ప్రకారం గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు సానుకూల స్పందన ఉందన్నారు. ఇదే క్రమంలో ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ పెడితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని చెప్పారు.

సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న విలువ వెలలేనిదన్నారు. ఉపాధ్యాయులు చెబితే అన్ని వర్గాల ప్రజలు గౌరవిస్తారన్నారు. తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు, ఇతరులను కూడా ఆలపాటికి మద్దతుగా ఓటేసేలా ఉపాధ్యాయులు సమాయత్తం చేయాలన్నారు. గత ఐదేళ్లుగా జరిగిన విధ్వంసాన్ని చక్కదిద్దే చర్యలకు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి అన్ని వర్గాల ఆదరణ పొందుతోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి టీడీపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. టీచర్లు సహచరులతో ఓటేయించడంతో పాటు వారి సాయంతో ఇతరులను కూడా ఓటేసేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఏదేమైనప్పటికీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అద్భుత మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని, రైల్వే బోర్డ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ కమిటీలకు ఛైర్మన్ల నియామకం

### - నోటిఫికేషన్ జారీ

అమరావతి (చైతన్యరథం): ఏపీ శాసన వ్యవస్థలో ఫైనాన్షియల్ కమిటీలను నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీల ఛైర్మన్లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా భీమవరం ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్‌గా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, అంచనాల కమిటీ ఛైర్మన్‌గా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు నియామకాన్ని ఆమోదిస్తున్నట్టు నోటిఫికేషన్లో పేర్కొన్నారు.

మూడు ఫైనాన్షియల్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. ఫైనాన్షియల్ కమిటీల నియామకం పూర్తైనట్టు స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 175 మంది శాసనసభ్యుల నుంచి 9 మంది చొప్పున, 58 మంది శాసనమండలి సభ్యుల నుంచి ముగ్గురు చొప్పున మూడు కమిటీల్లో నియమించారు.

## తిరుమలలో విజయవంతంగా రథసప్తమి

తిరుమల (చైతన్యరథం): తిరుమలలో రథసప్తమి వేడుకలను విజయవంతంగా నిర్వహించామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. శ్రీవారి వాహన సేవలను సుమారు 2.50 లక్షల మంది భక్తులు వీక్షించారని చెప్పారు. భక్తులకు ఎండ వేడిమి తగలకుండా ఆలయ మాడ వీధుల్లో అన్ని ఏర్పాట్లు చేశామని.. ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

ఉదయం వేడుకలు ప్రారంభమైనప్పటి నుంచి రాత్రి వాహన సేవలు పూర్తయ్యే వరకు నిరంతరాయంగా భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశామన్నారు. గ్యాలరీల బయట ఉన్న భక్తులు టీటీడీ ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా వాహన సేవలను వీక్షించారని ఈవో తెలిపారు.



## స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది : శ్రీనివాస్‌వర్మ



విశాఖ (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్‌పై పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించినట్లు లోక్‌సభ సాక్షిగా కేంద్ర మంత్రి తెలిపారు. జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై లోక్ సభలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, జనసేన ఎంపీ బాలశౌరి ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర మంత్రి భూపతి రాజు క్లారిటీ ఇచ్చారు. ప్లాంట్‌ను కాపాడేందుకే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఆమోదించినట్లు ఆయన స్పష్టం చేశారు. సంస్థని రక్షించుకోవాలనే ఆలోచనతోనే కేంద్రం వేల కోట్ల ప్రకటించి ముందడుగు వేసినట్లు చెప్పుకొచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, మొత్తం అప్పులు, బకాయిలు, రుణాలు సహా రూ.38,965 కోట్ల నష్టాల్లో సంస్థ ఉందని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. ఉద్యోగులకు జీతాలు చెల్లింపులోనూ సంస్థకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉద్యోగులకు కొద్దిమేర మాత్రమే వేతనాలు చెల్లించినట్లు ఆయన చెప్పారు. 2024 ఏప్రిల్, డిసెంబర్ మధ్య సంస్థ రూ.12,615 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని, అయినా రూ.3,943 కోట్ల నష్టాన్ని చవిచూసిందని కేంద్రమంత్రి వెల్లడించారు. సంస్థ గురించి ఆందోళన చెంది, దాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక ప్యాకేజీతో చర్యలు చేపట్టినట్లు భూపతిరాజు చెప్పుకొచ్చారు.

## అభివృద్దే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలి : మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం (చైతన్యరథం): నియోజకవర్గంలో కార్యకర్తలంతా సమష్టిగా పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవనంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం మంజూరు చేసిన నిధులతో కాలువలు, లింకు రోడ్లు, పాఠ శాలల ప్రహరీల నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. ప్రతి ఒక్కరి సమస్య అంచలంచెలుగా నెరవేర్చేందుకు కృషి చేస్తానని, ఎవరూ నిరాశ పడవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. సూపర్ సిక్స్ అమలులో ఎటువంటి రాజీ లేదని, ఇప్పటికే కొన్ని పథ కాలు అమలు చేశామని, మిగిలిన త్వరలో అమలవుతాయన్నారు, కార్యక్రమంలో పీఏ సీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, టీడీపీ నేతలు చౌదరి బాబ్జి, బోయిన గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు... బొబ్బిలి ఆర్డీవో హెచ్చరిక



బొబ్బిలి (చైతన్యరథం): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, దీంతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని బొబ్బిలి ఆర్డీవో జీవీఎస్ రామ్మోహనరావు తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్, 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ, 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని, మార్చి 8వ తేదీతో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని అధికారులు, నాయ కులకు సూచించారు. నియమావళి అమలుకు బృందాల ను ఏర్పాటు చేశామని, నియమాలను ఉల్లంఘిస్తే చర్య లు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎం.శ్రీను, ఏఈఆర్వో, టీడీపీ, బీజేపీ, వైసీపీ, జనసేన ప్రతినిధులు, ఎన్నికల ఉప తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## సాలూరులో శ్యామలాంబ అమ్మవారి పండుగ సందడి



సాలూరు (చైతన్యరథం): సుమారు 14 ఏళ్ల తరువాత సాలూరు శ్యామలాంబ అమ్మవారి పండుగ సందడి మొదలైంది. స్థానిక జన్ని వీధిలో ఉన్న గద్దె వద్ద అమ్మవారి ఘటాలకు రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పూజలు నిర్వహించారు. హారతులు ఇచ్చి గద్దె తలుపులు తీయగా... ఆలయ అనువంశిక ధర్మకర్త విక్రంచంద్ర సన్యాసిరాజు (యువరాజు) ఘటాలకు తొలిపూజ చేశారు. అనంతరం మంత్రి సంధ్యారాణి ఘటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు హారతులిచ్చారు. అమ్మవారి ఘటాలను జన్ని వీధి, బోను మహంతి వీధి, కర్రి వీధి తదితర ప్రాంతాల్లో ఊరేగించారు. సుదీర్ఘ విరామం తరువాత నిర్వహిస్తున్న శ్యామలాంబ పండుగ, అమ్మవారి ఘటాల పూజల్లో పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మేళతాళాలు, మ హిళల జయ జయ ధ్వానాల నడుమ ఘటాలు గద్దెకు చేరుకున్నాయి. మంగళవారం పాల జంగిండి, ఘటాల ఉరేగింపు జరిగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలని, కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్కేన అప్పారావు, మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజ్‌దేవ్, నిమ్మాది తిరుపతిరావు, కేతిరెడ్డి చంద్రశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురిచేసింది. కనీసం ఒకటో తేదీన జీతాలు కూడా అందించలేకపోయింది. నాడు మద్యం దుకాణాల వద్ద గురువులకు విధులను కేటాయించిన పరిస్థితి. వివిధ యాప్‌లతో టీచర్లను ఉక్కిరిబిక్కిరి చేసేవారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రత బాధ్యత కూడా వారిపై పెట్టి చులకనగా చూసేవారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఉపాధ్యాయులను గౌరవిస్తూ పాలన సాగిస్తున్నారు. టీచర్ల మద్దతుతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పెద్దలు నిర్ణయించిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ

- రథసప్తమి పర్వదినం సందర్భంగా అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ
- స్వామివారి సేవలో పాల్గొన్న కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం, అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్‌చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు.కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసిన ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు తదితరులు దర్శించుకున్నారు.



## వైసీపీ చేసిన అప్పులు... కూటమి ప్రభుత్వంపై భారం

గోపాలపట్నం (విశాఖపట్నం) : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పాలకులు చేసిన లక్షలాది కోట్ల రూపాయలు అప్పుల భారం ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై భారం పడిందని ప్రభుత్వ విప్ పి.గణబాబు ఆరోపించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించి.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. సెంటు భూమి, సాక్షి ప్రకటనలకు, ప్రసార ఆర్భాటాలకు జగన్మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానాన్ని కేటాయిస్తున్నారన్నారు. గత వైసీపీ నిర్వీర్యం చేసిన విద్య, ఉద్యోగా, ఉపాధి హామీ ఇతరత్రా బకాయిలను రానున్న రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపాదన చేసి నిధులు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## సకల జనుల శ్రేయస్సు ఎన్డీయే కూటమి ధ్యేయం



కాకినాడ (చైతన్యరథం): ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు మంగళవారం పాల్గొన్నారు. సకల జనుల శ్రేయస్సు ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, ప్రైవేటురంగంలోని విద్యా వ్యవస్థలోని ఉద్యోగులు మహిళలు నిరుద్యోగులు, కార్మికులు, వ్యాపార వ్యవస్థల సంక్షేమ కూటమి పాలన లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమడి కొండబాబు పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమాడి కొండబాబు, పేరాబత్తుల రాజశేఖర్ సతీమణి పేరాబత్తుల సత్యవేణి, పేరాబత్తుల వరప్రసాద్‌తో కలిసి కాకినాడలో పర్యటించారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వనమాడి హనీషా, పేరాబత్తుల హర్ష, బచ్చు శేఖర్, దంగేటి సతీష్, చింతలపూడి రవి, అద్దేపల్లి గంగరాజు, గుమ్మల్ల వెంకటేశ్వరరావు, పాలిక సాయి సూర్య, వంకాయల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా టీడీపీ నాయకుల ఇంటింటి ప్రచారం

**●మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరిన కుడిపూడి సత్తిబాబు**



కాకినాడ (చైతన్యరథం): ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా కాకినాడ రూరల్ నియోజకవర్గం పార్టీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు విస్తృతంగా డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కుడిపూడి సత్తిబాబు, ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన విశాఖపట్నం సౌత్ పార్టీ ఇంచార్జ్ మరియు ఎన్టీఆర్ వైద్య సేవ కార్పొరేషన్ చైర్మన్ సీతారామ సుధాకర్ పాల్గొని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, తొమ్మిదవ క్లస్టర్ గ్రంధి వెంకటేశ్వరరావులతో కలిసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలలో కూటమి పార్టీలపై నమ్మకంతో అధికారాన్ని కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని ఈ క్రమంలోనే పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని నిర్మాణానికి నిధులు సాధించి పనులను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అదేవిధంగా ఇప్పుడు కూటమి బలపరిచిన ఉభయగోదావరి జిల్లాల పట్టబుద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించుకోవడం ద్వారా శాసనమండలిలో కూటమి ప్రభుత్వం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారాన్ని పొందే అవకాశం దక్కుతుందన్నారు. విద్యావంతులు, మేధావులు విజ్ఞతతో ఆలోచించి రాష్ట్ర ఉజ్వలమైన భవిష్యత్తు కోసం, చదువుకున్న యువత ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థికి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అఖండ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం తూరంగి శివాలయం నుండి స్థానిక పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం గుడిపూడి లో సమావేశం నిర్వహించి సమయం తక్కువగా ఉన్నందున అందరూ కలిసి కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు.

## పేరాబత్తులకే మొదటి ప్రాధాన్యత కల్పించండి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి అదేశానుసారం మంగళవారం రూరల్ మండలం రాజవోలు గ్రామంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు నిమ్మలపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలసి పేరాబత్తుల రాజశేఖర్‌కి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మత్సేటి శివసత్యప్రసాద్, కోరాడ వెంకటేష్, వల్లూరి శ్రీరామ్ చౌదరి, చాపల వెంకటరావు, రాయుడు సునీల్, చౌడాడ లాజర్, లక్ష్మణ్, నరేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాదిద్దాం

**●భీమవరంలో ఎన్డీయే కూటమి సమన్వయ కమిటీ సమావేశం... ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి గొట్టిపాటి**



భీమవరం (చైతన్యరథం): సమన్వయంతో పనిచేసి పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాదిద్దామని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లా ఎన్డీయే కూటమీ సమన్వయకమిటీ సమావేశం పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతిన రామరాజు అధ్యక్షతన భీమవరంలోని బీవీరాజు కాలేజ్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... తూర్పు, పశ్చిమ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి కూటమి నాయకులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ విజయం సాధించాలని దిశానిర్దేశం చేశారు.

టీడీపీ రాష్ట్ర పోలిట్‌బ్యూరో సభ్యులు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ... కూటమి నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలోని ఉద్యోగులను నిరుద్యోగ పట్టభద్రులను కలసి ఎన్డీయే ప్రభుత్వ పనితీరును వివరించి మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించాలన్నారు.

నర్సాపురం శాసనసభ్యుడు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ఉమ్మడి పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తూ వారి సలహాలు సూచనలతో అత్యధిక మెజార్టీని సాధిస్తామన్నారు.

టీడీపీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ... పట్టభద్రుల శాసనమండలి ఎన్నిక గురించి వరస సమావేశాలు నిర్వహించుకుంటూ వస్తున్నామని త్వరలోనే విభజన కమిటీలతో ప్రచారాన్ని వేగవంతం చేస్తామన్నారు.

ఏపీఐఐసీ చైర్మన్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ... పట్టభద్రుల జాబితాలోని ప్రతి 30 మంది ఓటర్లకు కూటమి ప్రతినిధిని నియమించి స్థానిక నాయకులతో ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు గ్రామాలు ప్రాంతాల వారీగా ఓటర్ల జాబితా అందిస్తామని ప్రతి పట్టభద్రుల ఓటర్‌ను కలిసివారి సెల్‌నెంబర్ నమోదు చేసి వారికి కరపత్రాలను ఇస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు.

ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా జనసేనపార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ... ఎన్డీయే ప్రభుత్వ విజయాలను వివరిస్తూ విన్నుత రీతిలో సోషల్ మీడియా ఇతర ప్రచారాలతో పట్టభద్రుల ఓటును కూటమి అభ్యర్థికి వచ్చేలా మలుచుకోవాలన్నారు.

జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ... నేటి వరకు నిర్వహించిన శాసనమండలి సభ్యుని ఎన్నిక అవగాహన సమావేశాల వల్ల ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన వచ్చిందని, కూటమి పార్టీల నాయకులతో బీజేపీ కార్యకర్తలు, నాయకులు కలిసి పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, కన్స్యూమర్ ప్రొటెక్షన్ సేల్ చైర్మన్ పీతల సుజాత, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజుసూరి, బీజేపీ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు వినోద్, టీడీపీ, జనసేన, బీజేపీ ఏడు నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు పొత్తూరి ఆంజనేయరాజు, వలవల మల్లికార్జునరావు (బాబ్జి), జుత్తిగ నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు, టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్రశ్రీనివాస్, పిచ్చెట్టిబాబు, ఎన్డీయే కూటమి రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి



నిడదవోలు (చైతన్యరథం): ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలులోని లయన్స్ ఆడిటోరియంలో జనసేన ఆధ్వర్యంలో నిడదవోలు, కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ టీవీ రామారావు, నిడదవోలు మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన నాయకులు డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి మూడు పార్టీల నాయకులు కృషిచేయాలన్నారు. పట్టణ పరిధిలో 9754 మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారన్నారు. నియోజకవర్గంలో 15 బూత్‌లు ఉన్నాయని, ఒక్కొక్క బూత్‌కు మూడు పార్టీల నుంచి ము గ్గురు చొప్పన కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి 40మంది ఓటర్లను ఒక నాయకుడికి బాధ్యతలు అప్పగించి ఎన్నికల ప్రచారానికి వెళ్తామన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని, ఏటా జాబ్‌కార్డు విడుదల చేస్తానని, మెగా డీఎస్సీ తీస్తామని యువతను మోసం చేశారన్నారు. రాబోయే రోజుల్లో దశల వారీగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖరంను అత్యధిక ఓట్లతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంటమణి రామకృష్ణారావు, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, పెనుమాక జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలి : పీతల



రాజోలు (చైతన్యరథం): కూటమి పార్టీలు ప్రాతిపాధించిన పేరాబత్తుల రాజశేఖర్‌కు మీ మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మాజీమంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు పీతల సుజాత పిలుపునిచ్చారు. మంగళవారం రాజోలులో నియోజకవర్గ ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలువురు ఎన్టీయే కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీతల సుజాత మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, మరికొద్ది రోజుల్లో జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి బలపరిచన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, పేరాబత్తుల విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. సమన్వయంతో పనిచేసి మంచి మెజార్టీ సాధించాలని, చిన్న చిన్న సమస్యలుంటే కూర్చోని మాట్లాడుకుంటే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విజయం దిశగా ప్రతిఒక్కరూ పనిచేయాలని సుజాత కోరారు. అనంతరం ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించి పట్టభద్రుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమలు, భూయజమానుల్ని బెదిరిస్తే కఠిన చర్యలు

## ●స్థిరాస్తి వ్యాపారులు, బిల్డర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): పరిశ్రమలు, భూయజమానుల్ని బెదిరించే రోజులు కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లిపోయాయి అన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కియా పరిశ్రమ లాంటి వాటికి వెళ్లి తమకు లంచాలు ఇవ్వమని అడిగితే వైసీపీ పాలనలో నడుస్తుందేమో గానీ టీడీపీ పాలనలో నడవదని సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పారన్నారు. భవిష్యత్‌లో వినుకొండ మహా నగరంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ స్థిరాస్తి రంగానికి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే రియల్టర్లు మాత్రం డీటీసీపీ, మున్సిపల్ అనుమతి పొందిన లేఅవుట్ల ప్లాట్లనే విక్రయించాలని స్పష్టం చేశారు. స్థిరాస్తి వ్యాపారులు, బిల్డర్ల సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని తెలిపారు.

మంగళవారం వినుకొండలోని తన కార్యాలయంలో పట్టణానికి చెందిన స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ రంగ ప్రతినిధులతో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంచర్లకు అవసరమైన లింక్‌రోడ్లు ఏమైనా ఇబ్బంది ఉంటే పరిష్కరిస్తామని చెప్పారు. లేఅవుట్ల అనుమతులకు అధికారులు ఎవరైనా లంచాలు అడిగితే తాటతీస్తామని హెచ్చరించారు. వివాదాలు లేని భూములు మాత్రమే కొని లేఅవుట్లు వేయాలని స్థిరాస్తి వ్యాపారులకు, నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని బిల్డర్లకు సూచించారు. 10-20 ఏళ్ల నుంచి వినుకొండ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ స్థిరాస్తి రంగం పెరిగేదే కానీ తగ్గేది కాదన్నారు. రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువ ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి సిఫార్సు చేయమని చెబుతానన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర రహదారి కావాలని కోరారని, రోడ్డు వేయడానికి అక్కడ ప్రభుత్వ భూమి ఉందా, కళాశాలకు ఇబ్బంది లేకుండా ఎలా చేయొచ్చో పరిశీలిస్తామన్నారు. ల్యాండ్ కన్వర్షన్ త్వరితగతిన చేసేవిధంగా తహసీల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహిస్తానన్నారు. ఆర్డీవోతో కూడా మాట్లాడినట్లు చెప్పారు. అన్ని సక్రమంగా ఉన్నా అధికారులు లంచాలు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని, ఎవరైనా తన పేరు చెప్పి లంచాలు అడిగినా, పర్సంటేజీలు అడిగినా, వాటాలు అడిగినా వెంటనే తన దృష్టికి తీసుకొస్తే వారిపై కేసులు పెట్టి లోపల వేయిస్తానని హెచ్చరించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి : గళ్లా మాధవి

గుంటూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే గళ్లా మాధవి కోరారు. మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అభివృద్ధి పనులను వినతిపత్రం రూపంలో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా "మీతోనే నేను - మీవెంటే నేను" అంటూ నిత్యం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గళ్లా మాధవి చేస్తున్న కృషిని, ఆమె పనితీరును నారా లోకేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి... మంత్రి నారా లోకేష్‌ను కోరారు. రాజధాని అమరావతిలో భాగమైన గుంటూరులో డ్రైనేజీ వ్యవస్థలోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వర్షాకాలం వస్తే ప్రజల కష్టాలు వర్ణనాతీతమని, టీడీపీ హయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం చుట్టామని, వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం దానిని నిర్లక్ష్యం చేయడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయటానికి అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. 2018లో గుంటూరు మిర్చి యార్డ్ ఎదురు



బీసీ భవన్ నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం స్థలం కేటాయించినదని, వైసీపీ ఆ పనులను ప్రారంభించకుండా కక్షపూరితంగా అడ్డుకుందని, బీసీ భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలి : దేవినేని ఉమా



పొన్నూరు (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పార్టీ నాయకులకు సూచించారు. మంగళవారం గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొన్నూరు పట్టణ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో దేవినేని ఉమా మాట్లాడుతూ... కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా విజయానికి నాయకులు పూర్తి బాధ్యత తీసుకోవాలని దేవినేని ఉమ సూచించారు. సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియ్‌సగా తీసుకోవాలని దేవినేని ఉమ కోరారు. ప్రతి ఓటరునూ పార్టీశ్రేణులు నేరుగా కలవాలని, సోషల్ మీడియాను పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని, పట్టణ ప్రాంతాల్లో ఉండే పట్టభద్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉమా సూచించారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో ఆలపాటి రాజాను గెలిపించండి : గొట్టుముక్కల



పెదన (చైతన్యరథం):ఈనెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ఎన్డీయే కూటమి తరపున పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టితో గెలిపించాలని, అందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘు రామరాజు కోరారు. మంగళవారం నియోజకవర్గంలోని బంటుమిల్లి మండలంలో ఎన్డీయే కూటమి ముఖ్యనాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, మండల పార్టీ టీడీపీ అధ్యక్షులు వీరబాబు, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... మన బంటుమిల్లి మండలంలోని రెండు బూత్‌ల పరిధిలోని 1320 పట్టభద్రుల ఓటర్లను కనీసం రోజుకి ఒకసారి అయినా కలిసి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరాలన్నారు. బంటుమిల్లి మండలంలో ఉన్న బూత్‌లో ప్రతి ముప్పై మంది ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జ్‌ని నియమించుకోవాలన్నారు. రేపటి నుంచి గ్రామాల వారీగా కూటమి నేతలు ప్రచారంలో ముందుకుసాగాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి ఎంపిక మంచి నిర్ణయం

## ●ఆయన అనుభవం మండలికే వన్నెతెస్తుంది : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ యువజన నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగారని, ఈ నెల 27న జరిగే ఎన్నికలో మొదటిప్రాధాన్యత ఓటు వేసి, ఆయన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి ఎంపికపై రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయని, ఆయన అనుభవం మండలికే వన్నెతెస్తుందన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయసమావేశంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, చైర్మన్ దినేష్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలో ఉన్నందునే రాష్ట్రప్రజలు, మనం నిర్భయంగా, ప్రశాంతంగా జీవిస్తున్నామనేది కాదనలేని వాస్తవమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాకుంటే పరిస్థితి ఎలా ఉండేదో ఒక్కసారి ఊహించుకోవాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా గతంలో వివిధ అభివృద్ధి పనులు చేసిన నాయకులు ఓర్పుతో ఉండాలన్నారు. రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవని, పార్టీని, ప్రజల్ని నమ్ముకున్నవారికి ప్రభుత్వం కచ్చితంగా న్యాయం చేస్తుందన్నారు. వైసీపీప్రభుత్వంలా దుర్మార్గ రాజకీయాలు కూటమిప్రభుత్వం చేయదన్నారు. పదవులు, పనులు దక్కలేదని మథనపడకుండా, ప్రభుత్వ ఆలోచనలకు తగినట్టు నడుచుకుంటే ఎప్పటికైనా తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. జగన్ దుర్మార్గం, విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చంద్రబాబు విరామం లేకుండా పనిచేస్తున్నారని పుల్లారావు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రం కీలకం కాబట్టే, చంద్రబాబు.. పవన్ కల్యాణ్‌ల చొరవతో నిధులు వస్తున్నాయన్నారు. కూటమిపార్టీల నాయకులతో సమన్వయం చేసుకుంటూ, చిలకలూరి పేట నియోజకవర్గ అభివృద్ధే తొలిప్రాధాన్యతగా ముందుకు వెళ్తున్నట్టు పుల్లారావు తెలిపారు. శివరాత్రి మరుసటి రోజు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో మన నియోజకవర్గంలోనే అత్యధిక ఓట్లు ఆలపాటికి పోలయ్యేలా బూత్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు బాధ్యతతో పనిచేయాలి. 30 మంది ఓటర్లకు ఒకరిని నియమించామని, వారంతా ఇంచార్జ్‌లతో సమన్వయం చేసుకోవాలన్నారు. కూటమిపార్టీల్లో అభిప్రాయబేధాలు లేనేలేవని, ఎక్కడా ఏ ఊరిలో కూడా చిన్నసమస్య లేకుండా అందరూ ఐక్యంగా పనిచేసి, రాజేంద్రప్రసాద్‌కు భారీమెజారిటీ దక్కేలా చూడాలని పుల్లారావు స్పష్టం చేశారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించండి

తిరువూరు (చైతన్యరథం): ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలుపుకు కూటమి నేతలు కృషి చేయాలని తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



# ఏపీ దేవాదాయశాఖ కమిషనర్‌ను కలిసిన అర్చక జేఏసీ



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.రామచంద్రమోహన్‌ను ఆంధ్రప్రదేశ్ అర్చక ఐక్యవేదిక(అర్చక జేఏసీ) ప్రతినిధి బృందం మంగళవారం గొల్లపూడి కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో అర్చకుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నీ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తానని కమిషనర్ తెలియచేసినట్లు జేఏసీ నాయకులు తెలియజేశారు. కమిషనర్‌ను కలిసి వారిలో జంధ్యాల వేంకట రామలింగేశ్వరశాస్త్రి, ఎం.ఏ. శేషాచార్యులు, కె.కిరణ్ కుమార్, ఎన్.వేణుగోపాల్, జి.లక్ష్మీపతి, జి.కృష్ణమాచార్యులు, వై.శాయి మాధవ్, వై.ఆంజనేయులు, ఎన్.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి ఆంత్యోదయ ప్రయోజనమెంత

## పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం) : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీనదయాళ్ అంత్యోదయ యోజన–జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. మంగళవారం ఈ మేరకు పలు అంశాలపై ఆయన లోక్‌సభలో ప్రశ్నించారు. ఈ మిషన్ 2023–24 నాటికి పది కోట్ల మంది మహిళలకు చేరువ కావాలని ప్రభుత్వం నిర్ణయించింది వాస్తవమా అని ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో మిషన్ అమలు చేసిన బ్లాకుల వివరాలు, ఆంధ్రప్రదేశ్ కు డేఎన్నార్ఎల్ఎం కింద కేంద్ర కేటాయింపులు ఎన్నని అడిగారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. 2023–24 నాటికి దీనదయాళ్ అంత్యోదయ యోజన–నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ డే ఎన్నార్ఎల్ఎం కింద 10 కోట్ల గ్రామీణ కుటుంబాలను ఎస్‌హెచ్‌జీలుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మార్చి 2024లోనే ఈ లక్ష్యాన్ని సాధించామన్నారు. నెల్లూరు జిల్లాలో 37 రూరల్ బ్లాక్లు ఉన్నాయని, ఈ అన్ని బ్లాకుల్లో డే ఎన్నార్ఎల్ మిషన్ అమలవుతోందన్నారు. ఈ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్ కు గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ.756 కోట్లు కేంద్ర కేటాయించిందని, అయితే ట్రెజరీ నుండి నిధులు రావడంలో జాప్యం, రాష్ట్రం ప్రతిపాదనలు సమర్పించకపోవడంలో ఆలస్యం వల్ల ఇప్పటివరకు కేవలం రూ. 377 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డే ఎన్నార్ఎల్ఎం కింద కేంద్ర వాటా రూ.307.69 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.76.92 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు. మహిళాకిస్తాన్ సశక్తికరణ్ పరియోజన కింద ఆంధ్రప్రదేశ్‌లో 13 ప్రాజెక్టులకు మంత్రిత్వ శాఖ 2011లో ఆమోదం తెలిపిందని, ఈ ప్రాజెక్టులు 2019 ఆర్థిక సంవత్సరంలో మూసివేయబడ్డాయన్నారు. ఎవమ్‌కెఎస్పీ పథకం కింద 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ. 64 కోట్లు కేటాయించగా కేంద్ర వాటాగా రూ. 38.40 కోట్లు, రాష్ట్ర వాటాగా రూ. 25.60 కోట్లన్నారు. అంతేకాకుండా, వ్యయ శాఖ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రాయోజిత పథకాల కింద నిధుల విడుదలకు తప్పనిసరి అయిన 2023–24 ఆర్థిక సంవత్సరానికి పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ సిస్టమ్ 07 నివేదికలో బడ్జెట్ కేటాయింపు చేయలేదన్నారు. దీని కారణంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఎంకేఎస్పీ కోసం ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎల్ఎం మంత్రిత్వ శాఖ ఎటువంటి నిధులను విడుదల చేయలేదని వివరించారు. ఇక 2024–25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం కేటాయింపులు 15 కోట్లు కాగా కేంద్రం రూ. 9 కోట్లు, రాష్ట్రం రూ.6 కోట్ల వాటాఅని, కేంద్ర వాటాలో భాగంగా రూ.2.25 కోట్లు విడుదల చేశామన్నారు. స్టార్ట్–అప్ విలేజ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్ ఎస్వీఈపీకి సంబంధించి, రాష్ట్రం నుంచి డీపీఆర్ సమర్పణ ఆధారంగా నిధులు విడుదల చేయబడతాయని, అయితే ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎల్ఎం కాంపోనెంట్లకు అవసరమైన డీపీఆర్‌లు సమర్పించడంలో జాప్యం చేయడం వల్ల నిధుల విడుదల చేయడంలో జాప్యం జరుగుతోందన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి 13.33 కోట్లు కాగా రూ. కేంద్ర వాటాగా 8 కోట్లలో రూ. 2 కోట్లు విడుదల చేశామన్నారు.

## త్వరలో బయోగ్యాస్ ప్లాంటుకు శంకుస్థాపన

### మంత్రి నారా లోకేష్‌తో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర భేటీ



కనిగిరి, (చైతన్యరథం) : ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారం గురించి సుదీర్ఘంగా చర్చించారు. కేజీబీవీ పాఠశాలల్లో వసతులు, స్టాఫ్ కొరత, ట్రిపుల్ ఐటీ, సాంకేతిక కారణంగా వాయిదా పడిన రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ గురుంచి కూడా చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ వీలైనంత త్వరలో బయో గ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేద్దామని హామీ ఇచ్చారు. అనంతరం నడికుడి – శ్రీ కాళహస్తి భూసేకరణ జరుగుతున్న తీరు, పెండింగ్ పనుల విషయమై సీఎస్ విజయానంద్‌ను కలసి వినతిపత్రం అందజేశారు.

## ఆదర్శమూర్తి ఆరణి కందప్ప

### కందప్ప జయంతి సభలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం) : ఆరణీ కందప్ప మేస్త్రి చిరస్మరణీయులని ఆయన సేవలు నేటి తరానికి ఆదర్శమని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని సంతపేట లోని ఆరణీ కందప్ప మేస్త్రి సత్రం నిర్మాణ దాత కందప్ప మేస్త్రి జయంతి కార్యక్రమానికి వేమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కందప్ప మేస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేమిరెడ్డి మాట్లాడుతూ కందప్ప మేస్త్రి సత్రం గురించి తాను చిన్నతనంలో విన్నానని, అప్పట్లోనే కనికల ఆసుపత్రికి వచ్చే పోయే రోగులకు వసతి ఏర్పాట్లు చేసే వారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి బ్రిటిష్ ప్రభుత్వం సత్రం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించిందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఏడాది కందప్ప మేస్త్రి జయంతి సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ప్రతిభ గలిగిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, నిరుపేదలకు దుప్పట్లతోపాటు దోమతెరలు, చాపలు, పేద బ్రాహ్మణ దంపతులకు వస్త్ర దానం తదితర కార్యక్రమాలే కాకుండా విశ్వభారతి అంధుల పాఠశాలలో పిల్లలకు అవసరమైన కిట్లను, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలలో నడవలేని వృద్ధులకు వీల్ చైర్‌లను అందజేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని వేమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి సత్రం కార్యనిర్వాహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ, స్థానిక ముఖ్య నాయకులు కపిర శ్రీనివాసులు, కప్పిర రేవతి, నిర్వాహకులు పాల్గొన్నారు



## చంద్రబాబు దృక్పథం విద్యార్థులకు ఆశాదీపం

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ఒంగోలు, (చైతన్యరథం): విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. యువత ఉద్యోగాలు అడగడం కాదు, ఇచ్చే స్థాయికి ఎదగాలన్నదే సీఎం ఆశయమని అన్నారు. మంగళవారం ఒంగోలులోని పేర్నమిట్టలో ప్రతిభా కళాశాల వార్షికోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాన్ని నిర్ణయించేది విద్యార్థి దశ అని విద్యార్థులు చెడు అలవాట్లకు లోనవకుండా క్రమశిక్షణతో కష్టపడి చదవాలన్నారు. విద్యకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తోందన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టినప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేశామన్నారు. లోకేశ్ మంత్రిగా విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉందన్నారు. యువత ఉద్యోగాలు అడగడం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని చెప్పారు. జిల్లాలో పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొచ్చి చదువుకున్న యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఫీజుతో వేలాదిమంది విద్యార్థులకు విద్యనందిస్తూ, వందలాది మంది సిబ్బందికి ఉపాధి కల్పిస్తున్న ప్రతిభా కళాశాల యాజమాన్యాన్ని మంత్రి మంత్రి డోలా అభినందించారు.






## ఆమంచర్లలో కోటంరెడ్డి పర్యటన

నెల్లూరు రూరల్, (చైతన్యరథం) : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామం, మట్టెంపాడు, సేవజ్యోతి కాలనీలలో 24వరోజు మంగళవారం గడపగడపకు కోటంరెడ్డి కార్యక్రమం ప్రారంభమయింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను టీడీపీ నాయకులు కోటంరెడ్డి తెలుసుకున్నారు. పరిష్కారం కోసం అధికారులకు సిఫార్సు చేశారు.

### భావనాఋషి సన్నిధిలో టీడీపీ నేత చేజర్ల

కనిగిరి, (చైతన్యరథం) : రథ సప్తమి సందర్భంగా కోవూరు మండలం గుమ్మళ్ళదిబ్బలోని వెలసి ఉన్న భద్రావతి సమేత భావనా ఋషి స్వామి వారి దేవస్థానంలో జరిగిన కళ్యాణంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, చేనేత సంఘ నాయకులు ఉన్నారు.

### పూడిక తీత

నెల్లూరు, (చైతన్యరథం) : గౌరవనీయులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలతో క్లస్టర్ ఇన్చార్జి ఊరందూరు సురేంద్రబాబు, డివిజన్ ఇంచార్జ్ షేక్ అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో దోమలపై దండయాత్రలో భాగంగా బొల్లినేని హాస్పిటల్ పక్కన బ్రహ్మానందపురం ఏరియాలో కాలువల పైన ఉన్న మెట్లు పగలగొట్టి కాలువలోని పూడికను మున్సిపల్ సిబ్బంది సచివాలయం శానిటేషన్ సిబ్బందితో పూడికతీత కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతులు

### ఎన్టీఆర్ నారు పోశారు.. సీఎం చంద్రబాబు హెుదా పెంచి పోషిస్తున్నారు.. నాయి బ్రాహ్మణ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివం

గూడూరు, (చైతన్యరథం) : ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివం మాట్లాడుతూ. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో నందమూరి తారకరామారావు 1989లో నాయి బ్రాహ్మణ ఫెడరేషనను విశాల దృకథంతో ప్రారంభించారన్నారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయీ బ్రాహ్మణ ఫెడరేషనను కార్పొరేషన్‌గా మార్చారన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే నాయీ బ్రాహ్మణులకు 1.33 లక్షల మందికి ఫెడరేషన్ ద్వారా రుణాలు ఇచ్చారన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 56 కార్పరేషన్లను నిర్వీర్యం చేశాడన్నారు. ఆదరణ పథకం నిలిపి వేశాడన్నారు. బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లకు హారతి ఇచ్చారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం తోనే నాయిబ్రాహ్మణులకుగుర్తింపు వచ్చిందన్నారు. అన్ని దేవాలయాల పాలకమండళ్లలో నాయీ బ్రాహ్మణులకు తప్పనిసరిగా అవకాశం కల్పించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. మంత్రి నారా లోకేష్ కంపెనీలు ఏర్పాటు, ఉద్యోగాల కల్పనలో తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు.



# కబ్జాకోరుల కోరలు పీకేస్తాం

**కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత హెచ్చరిక, త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు అమలు, తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యం**

కడప, (చైతన్యరథం) : జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్లలో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైనా చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపైనా సమీక్షించామన్నారు. ముఖ్యంగా రానున్న వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందుల వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. జగన్ రెడ్డి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా పెన్షన్లను రూ.4 వేలు అందజేస్తున్నామన్నారు.

**త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు**

త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సాయం పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆశీర్వాదంతో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరొచ్చిందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రమంతా రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఇలా రాష్ట్రమంతటా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.



**కబ్జారాయుళ్లను ఉపేక్షించం**

జిల్లాలో వేల ఎకరాలో భూములు అన్యాక్రాంతయ్యాయని, కబ్జాలపై విచారణ సాగుతోందని, ఆక్రమణలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. గత ప్రభుత్వ హయాంలో కడపలో కబ్జాలకు అంతేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములను కబ్జాలు చేశారన్నారు. తమ ప్రభుత్వం కబ్జాలపై కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రమంతంటా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ సదస్సుల్లో వచ్చిన వినతులకు పరిష్కారాలు సైతం చూపుతున్నామన్నారు. కడప జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 12,425 వినతులు రాగా, వాటిలో 3,884 దరఖాస్తులకు పరిష్కారాలు చూపామన్నారు. మిగిలిన అర్జీలకు త్వరలో పరిష్కారాలు చూపుతామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాసనసభ్యులు ,ఎమ్మెల్సీ లు, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనుల అమలు కోసం**

# టాస్క్ ఫోర్సుతో ముందడుగు

కడప, (చైతన్యరథం) : కలెక్టర్ భవనంలో మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత అధ్యక్షతన జరిగిన డీఆర్సీ సమావేశంలో కడప జిల్లా కి చెందిన ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. కడప జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా ఇన్చార్జి మంత్రిధికారులతో సమీక్ష నిర్వహించి, పలు అంశాలకు సంబంధించిన వాటిపై టాస్క్ ఫోర్స్ నియమించి ప్రజలకు మంచి పాలన అందించే దిశగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు అధికారులు పాల్గొన్నారు.



# మాట నిలబెట్టుకున్న మంత్రి సత్యకుమార్

**సాగునీటి కష్టాలు చూసి వెంటనే స్పందన - కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

ధర్మవరం, (చైతన్యరథం) : నాలుగు రోజుల క్రితం మంత్రి సత్య కుమార్ యాదవ్ బత్తలపల్లి మండలంలోని రాఘవంపల్లి చెరువు, తాడిమర్రి మండలంలోని నార్సింపల్లి చెరువులకు తుంగభద్ర హెచ్చెల్సీ నుండి పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా అదనపు నీరు విడుదల చేయాల్సిందిగా ఈఎన్సీ సత్య సాయి జిల్లా, అనంతపురం జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. మంత్రిగారి చొరవ ఫలితంగా, ఈ రోజు ధర్మవరం బ్రాంచ్ కెనాల్లో 78.600 కిలోమీటర్ల వద్ద క్రాస్ రెగ్యులేటర్ గేట్లు తెరిచారు. 98.100 కిలోమీటర్ల వద్ద ఉన్న బత్తలపల్లి తూము నుండి బత్తలపల్లి చెరువు నార్సింపల్లి చెరువుకు నీటిని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు విడుదల చేశారు. హరీష్ బాబు మాట్లాడుతూ ఈ చెరువులకు అదనంగా ఒక టీఎంసీ సాగునీరు విడుదల చేయనుండడంతో ఇన్నేళ్లుగా పంటలు ఎండిపోయి కష్టాలు పడుతున్న ఈ గ్రామాల రైతులకు సాగునీటి కష్టాలు తీరనున్నాయి. అలాగే ఈ నీటి విడుదల రైతులకు, పాడిపంటలకు ఎంతో మేలు చేసేందుకు తోడ్పడుతుందని, నీటి సంక్షోభాన్ని అధిగమించేందుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం రైతుల సాగునీటి కష్టాలు చూసి వెంటనే స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మంత్రి కార్యాలయ సిబ్బంది,బిజెపి నాయకులు వీరనారప్ప, బిల్లు శ్రీనివాసులు, జూటూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే అజెండా

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టీకరణ**

ఆమడుగూరు, (చైతన్యరథం) : ప్రజల సమస్యల పరిష్కారమే మనందరి అజెండా అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన ఆమడగూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు .సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి మండల ప్రజలు డప్పు వాయిద్యాల మధ్య టపాసులు కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని ఏ గ్రామంలో కూడా త్రాగు నీటి సమస్య రాకుండా స్థానిక సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్,రోడ్లు, డ్రైనేజీ పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఎపిఎం భారతి ఏపీవో అమరావతి, వ్యవసాయ అధికారి వెంకట్ రమణాచారి హార్టికల్చర్ అధికారి లావణ్య వెటర్నరీ అధికారి ధనుంజయ స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధికి గుదిబండలు ప్రకాష్‌రెడ్డి సోదరులు

**విరుచుకుపడిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

రాప్తాడు, (చైతన్యరథం) : నిర్మాణంలో ఉన్న రోడ్డు నిలిపివేసి చిన్నపిల్లలు, రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోని నాయకులు తోపుదుర్తి సోదరులు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం మరూరు గ్రామ జాతీయ రహదారి నుంచి చాపట్ల వరకు నూతనంగా నిర్మించిన 2.80కిలోమీటర్ల తారు రోడ్డును ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన సునీతకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ ఆమెకు ఆహ్వానం పలికారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా రోడ్డు లేక స్కూల్ కు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయానికి వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 2. 80కిలోమీటర్ల తారు రోడ్డుతో పాటు నాలుగు కల్వర్టులు నిర్మించేందుకు 1కోటి 60లక్షలు మంజూరు చేశామన్నారు. 2019లో పని మొదలు పెట్టి.. మెటల్ రోడ్డు పూర్తి చేశామన్నారు. ఇక మిగిలిన పని చేసే సమయంలో వైసీపీ అధికారం లోకి రావడం.. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే కావడం జరిగిందన్నారు. అయితే పెండింగ్ లో ఉన్న పని పూర్తి చేయాల్సింది పోయి.. రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారన్నారు. మళ్లీ ఇక్కడ విద్యార్థులు, రైతులకు ఇబ్బందులు మొదలయయ్యాన్నారు. ఎన్నికల ముందు తాను వచ్చినప్పుడు ఈ సమస్య నా దృష్టికి వచ్చిందన్నారు. అందుకే అధికారంలోకి రాగానే నిధులు విడుదల చేయించి.. మూడు నెలల్లోనే మొదలుపెట్టి పని పూర్తి చేశామన్నారు. ఈ రోజు గ్రామస్థుల ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. 2019ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డిని గెలిపిస్తే.. వారు అభివృద్ధి చేయకపోగా.. ప్రజల్ని ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే గత ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



# మధ్య తరగతి ఆకాంక్షలు నెరవేరుస్తాం

## లోక్‌సభలో ప్రధాని మోదీ

ఢిల్లీ: గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మంగళవారం మోదీ ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది. మరోసారి మా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు కృతజ్ఞతలు. వికసిత్ భారత్ సాధనే మా ప్రభుత్వ లక్ష్యం. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం. గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అని నినాదాలు మాత్రమే చేశాయి. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టిసారించారు. మేం మాత్రం ప్రతి ఇంటికీ కుళాయి నీరు ఇవ్వడంపై దృష్టి పెట్టాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకుపైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు పేదల గుడిసెల వద్ద వారితో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తారు. సభలో పేదల గురించి మాట్లాడితే.. ఫొటోలకు ఫోజులిచ్చిన నేతలు మొహం విసుగ్గా పెడతారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే.. గ్రామాలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఓ ప్రధాని వాపోయారు. అప్పట్లో ఢిల్లీ నుంచి గల్లీ వరకూ ఒకే ప్రభుత్వం ఉన్నా అదే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి మొత్తం రూపాయి అందుతోంది. నగదు బదిలీ ద్వారా నేరుగా ప్రజలకే ఇప్పుడు సొమ్ము అందుతోందని ప్రధాని అన్నారు.



### పది కోట్ల నకిలీ ఖాతాలను తొలగించాం

ప్రజల సొమ్ము ప్రజల చేతికే.. అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇంధనంలో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం.

గతంలో తరచూ రూ. లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతి చేస్తారు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందని ప్రధాని పేర్కొన్నారు.

మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మేం అధికారంలోకి రాకముందు ఎల్‌ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది.

మా ప్రభుత్వం రాగానే ఎల్‌ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చామని ప్రధాని వివరించారు.



## 12న అమెరికాకు ప్రధాని మోదీ?

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 12వ తేదీన రెండు రోజుల పర్యటన కోసం అమెరికా వెళ్లనున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. రెండు రోజుల పారిస్ పర్యటనను ముగించుకుని అటు నుంచి అటే మోదీ అమెరికాకు వెళతారని విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి. 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన ట్రంప్‌తో భేటీ అవుతారని సమాచారం. అయితే మోదీ పర్యటనపై అధికారికంగా సమాచారం లేదు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ వెళ్లనున్నారు. 11వ తేదీ వరకూ ఆయన అక్కడ ఉంటారు. పలు దేశాలపై ట్రంప్ అదనపు టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# పాత పన్ను విధానం రద్దు చేయం

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టీకరణ

ఢిల్లీ: పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విదానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. దీనిపై నిర్మలా సీతారామన్ స్పందించారు. ఇండియా టుడే– బిజినెస్ టు డే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?.. అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలనే ప్రతిపాదన ఏదీ లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

### జీఎస్టీ రేట్లపై త్వరలో నిర్ణయం

జీఎస్టీ శ్లాబుల కుదింపు, రేట్ల తగ్గింపు ఓ కొలిక్కి వచ్చిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. దీనిపై త్వరలో జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు శ్లాబులు అమలవుతున్నాయన్నారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, రేట్ల సరళీకరణకు సంబంధించిన కసరత్తు ఇప్పటికే పూర్తయ్యిందని, జీఎస్టీ కౌన్సిల్లో త్వరలో దీనిపై నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తాను వ్యక్తిగతంగా రేట్లతో పాటు శ్లాబుల సంఖ్య కూడా



తగ్గించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఊరట కల్పించారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఈ సందర్భంగా కొట్టి పారేశారు. బడ్జెట్‌లో మూలధన వ్యయం కేటాయింపులు తగ్గలేదని, రూ.11.21 లక్షల కోట్లకు పెరిగిందని చెప్పారు. జీడీపీలో దీని వాటా 4.3 శాతమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

### అక్రమ చొరబాటుదారులను

# వెంటనే పంపేయండి

### - అస్సాం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం



ఢిల్లీ: అస్సాం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్రమంగా రాష్ట్రంలోకి వచ్చిన విదేశీయులను వెంటనే పంపివేయకుండా నిర్బంధ కేంద్రాల్లో నిరవధికంగా ఉంచడంపై మండిపడింది. వారిని స్వస్థలాలకు పంపడానికి ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నారా అని ప్రశ్నించింది. నిర్బంధ కేంద్రాల్లో ఉంచిన 63 మందిని రెండు వారాల్లోగా పంపించేయాలని న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఎవరైనా దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని తెలిసినప్పుడు వారిని పంపివేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. నిర్బంధంలో ఉన్న విదేశీయులను వారి దేశాలకు పంపించమంటేవారి చిరునామా తెలియదని పేర్కొంటూ తరలింపు ప్రక్రియను ప్రారంభించడానికి నిరాకరిస్తున్నారు. అది మనం పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశంకాదు. అలాగే వారిని జీవితాంతం కేంద్రాల్లో ఉంచి పోషించలేం కదా.. వెంటనే వారిని వారి దేశాలకు తరలించండి. దానికి ఏమైనా ముహూర్తం కోసం ఎదురుచూస్తు న్నారా.. అని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. అస్సాంలో ఉన్న అన్ని నిర్బంధ కేంద్రాల నుంచి ఇప్పటి వరకు ఎంతమందిని వారి దేశాలకు పంపించారన్న నివేదికలను సమర్పించాలని ఆదేశించింది.

అస్సాం సహామరికొన్ని రాష్ట్రాల్లో అక్రమ వలసదారులు పెద్దయెత్తున పెరిగిపోవడంతో స్థానికుల్లో అభద్రతాభావం అధికమవుతోంది. తమ వనరులు పొరుగు దేశస్థుల పాలవుతున్నాయని... తాము మైనారిటీలుగా మారే ముప్పుందని వారు వాపోతున్నారు. వలసదారుల్లో కొందరు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ దేశభద్రతకు ముప్పుగానూ పరిణమిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వారిని తమ దేశాలకు పంపడంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన అత్యున్నత న్యాయస్థానం పైవిధంగా స్పందించింది.



### మాజీ ప్రధాని మన్మోహన్ స్మారకం కోసం స్థలం కేటాయింపు

ఢిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ స్మారకం ఏర్పాటు కోసం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్రం భూమి కేటాయించిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మన్మోహన్ సింగ్ గతఏడాది డిసెంబర్లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన స్మారకం కోసం ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్మారకం కోసం ఇచ్చిన స్థలం పక్కనే ఉన్న భూమిని సింగ్ కుటుంబ సభ్యులకు కేంద్రం కేటాయించినట్లు ఆ కథనాల్లో తెలిపారు. ఈ ప్రక్రియ కోసం సింగ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయనున్న ట్రస్ట్ కోసం ప్రభుత్వం వేచిచూస్తోందని మీడియా కథనాలు తెలిపాయి. ట్రస్ట్ ఏర్పాటైన తర్వాత కేంద్రం ఆ స్థలాన్ని అప్పగించ నుంది. అంతేగాకుండా నిర్మాణం నిమిత్తం రూ.25లక్షలు కూడా ఇవ్వనుంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలోని రాష్ట్రీయ సమితి కాంప్లెక్స్‌లో ప్రణబ్ ముఖర్జీ స్మారకం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది.

# రాహుల్‌కు సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు?

### - బీజేపీ ఎంపీల యోచన?!

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని బీజేపీ ఎంపీలు యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం లోక్‌సభలో రాహుల్ మాట్లాడుతూ పదేపదే చైనా పేరును ప్రస్తావించిన విషయం తెలిసిందే. కాగా ఆయన చెప్పేవన్నీ అబద్ధాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించడంతో లోక్‌సభలో వాతావరణం వేడెక్కింది.

రాహుల్ తాను చేసిన ఆరోపణలకు సంబంధించి సరైన ఆధారాలు అందించడంలో విఫలమైతే ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎంపీలు కోరనున్నట్లు తెలుస్తోంది. కాగా ఇటీవల కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీపై బీజేపీ ఎంపీలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభోపన్యాసం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ



అభ్యంతరకర పదాలు వాడినందువల్లే ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. లోక్‌సభలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. తయారీ రంగంలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందన్నారు. ఆ దేశానికి చెందిన మోటార్లు, బ్యాటరీలు, ఆప్టిక్స్‌ల దిగుమతులపై ఇప్పటికీ భారత్ ఆధారపడటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రధాని మోదీ చేపట్టిన 'మేకిన్ ఇండియా' విఫలం కావడం వల్లే బీజింగ్ నుంచి వస్తువులు దేశంలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# ఎడాపెడా ఎక్కించేస్తున్నారు!

- అక్రమ వలసలపై ట్రంప్ కొరడా
- ఎంతమంది భారతీయులపై ప్రభావం?

రెండోసారి అమెరికా పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల్లో చెప్పినట్లుగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. కఠిన నిర్ణయాలతో అమెరికా నుంచి సాగనంపే ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా అక్రమంగా వలస వెళ్లిన భారతీయుల్ని మిలటరీ విమానం సీ-17లో వెనక్కి పంపించేస్తున్నారు. మొదటి బ్యాచ్‌గా 205మంది భారతీయులతో మంగళవారం టెక్సాస్‌లో బయల్దేరిన విమానం పంజాబ్‌లోని అమృత్‌సర్ చేరుకోనుంది. అసలు అమెరికాకు అక్రమంగా వలసవెళ్లిన భారతీయులు ఎందరు? ఈ పరిణామంపై భారత్ ఏమంటోంది? అమెరికా చర్యను ధిక్కరించిన దేశాల పరిస్థితి ఎలా ఉందనే అంశాల్ని పరిశీలిస్తే..

అక్రమంగా అమెరికాకు వలస వచ్చినవారంతా ఆయా దేశాలకు వెళ్లిపోవాల్సిందేనని డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే స్పష్టంచేశారు. ఆ దిశగానే అధికార యంత్రాంగం చర్యల్ని ముమ్మరం చేసింది. అక్రమ వలసదారుల్ని ఉపేక్షించడంలేదు. సరైన పత్రాలు లేనివారిని లేదా అక్రమ వలసదారుల్నివారి స్వదేశాలకు పంపేందుకు వాణిజ్య, సైనిక విమానాలను వినియోగిస్తోంది. ట్రంప్ సర్కార్ నిర్ణయం వేలాది భారతీయ పౌరులపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. అమెరికాలో భారత్‌కు చెందిన అక్రమ వలసదారులు 7,25,000 మంది ఉన్నట్టు అంచనా. వీరిలో 18,000 మందిని భారత్‌కు తరలించేందుకు అమెరికా ప్రభుత్వం జాబితాను రూపొందించినట్టు తెలుస్తోంది. ఈ 7.25లక్షల మంది భారతీయుల్లో ఎక్కువమంది వీసా గడువు పూర్తయినా అక్కడ ఉంటున్నవారే కావడం గమనార్హం. ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాల నుంచి 5,000 మంది అక్రమ వలసదారులను బహిష్కరించి ఆయా దేశాలకు తరలించేందుకు పెంటగాన్ చర్యలు చేపట్టింది. సైనిక విమానాలు ఇప్పటికే గ్వాటెమాల, పెరూ, హొండురాస్లకు వలసదారుల్ని తరలించాయి.

## భారత్ ఏమంటోంది?

సరైన పత్రాలు లేకుండా ఇతర దేశాలకు వలస వెళ్లి స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారతీయులను తిరిగి స్వీకరించేందుకు ఎప్పుడూ సిద్ధమేనని భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ గత నెలలోనే స్పష్టం చేశారు. అమెరికా నుంచి భారత్‌కు తిరిగి పంపదగిన అక్రమ వలసదారులు ఎందరన్నది



ఇంకా ఇదమిత్థంగా ఖరారు కాలేదన్నారు."మేం ఎప్పుడూ చట్టబద్ధమైన వలసలకే మద్దతు పలుకుతాం. భారతీయుల ప్రతిభాపాటవాలకు ప్రపంచస్థాయి గుర్తింపు, అవకాశాలు లభించాలని కోరుకుంటున్నాం. అక్రమ వలసల్ని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం"అని ఆయన ఇటీవల వాషింగ్టన్‌లో వ్యాఖ్యానించారు."మాదేశ పౌరులెవరైనా అక్రమంగా వలస వెళ్లినట్లు గుర్తిస్తే, వారు నిజంగా భారత పౌరులైతేవారిని న్యాయబద్ధంగా తిరిగి స్వీకరించడానికి మేం ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని అమెరికాతో సహా అన్ని దేశాలకూ స్పష్టంచేశాం" అన్నారు.

## ఏ దేశాలైనా ధిక్కరిస్తే?

ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని ఏ దేశాలైనా ఎదిరిస్తే ఆంక్షలు తప్పవు. అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ గతవారం మాట్లాడుతూ..సరైన పత్రాలు లేని వలసదారుల్ని బహిష్కరించేందుకు ట్రంప్ ఇచ్చిన ఆదేశాల్ని ధిక్కరిస్తే అమెరికా కాంగ్రెస్ ఆంక్షలు విధిస్తుందని హెచ్చరించారు. ఇందులో భాగంగా వలసదారుల్ని అనుమతించబోమని కొలంబియా తేల్చి చెప్పడంపై అమెరికా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ దేశ ఉత్పత్తులపై 25శాతం సుంకం విధించి ప్రతీకార చర్యలకు దిగింది. దీంతో కొలంబియా దిగిరాక తప్పలేదు. కొలంబియా వెనక్కి తగ్గి తమ పౌరుల్ని ఆహ్వానించడంతో తిరిగి ఆంక్షల్ని ఎత్తివేసింది. అంతేకాదు.. మెక్సికో, కెనడాలను సైతం సుంకాలతో భయపెట్టిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా ఆ దేశాలకు కాస్త ఉపశమనం కల్పించారు. ఇరుదేశాల అధినేతలు అమెరికా సరిహద్దుల వెంట భద్రతను కట్టుదిట్టం చేస్తాయని హామీఇవ్వడంతో టారిఫ్ అమలును నెల రోజులపాటు తాత్కాలికంగా నిలుపుదల చేశారు.

## అక్రమ వలసదారుల 'బహిష్కరణ'కు భారీ ఖర్చు

అక్రమ వలసదారులపై కన్నెర్ర చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశ చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ చేపట్టారు. ఇందులో భాగంగా అమెరికాకు అక్రమంగా వలసవెళ్లిన విదేశీయులను వెనక్కి పంపిస్తున్నారు. దీనికోసం అమెరికా యంత్రాంగం భారీగానే ఖర్చు పెడుతున్నట్టు తెలుస్తోంది. పౌర విమానాల్లో కాకుండా ప్రత్యేక సైనిక విమానాల్లో ఆయా దేశాలకు తరలిస్తుండటంతో భారీ వ్యయం అవుతున్నట్టు అంచనా.

## ఫస్ట్ క్లాస్ టికెట్‌కంటే ఎక్కువ?

బహిష్కరణ ఆపరేషన్‌లో భాగంగా ఇటీవల గ్వాటెమాలా, పెరూ, హొండూరస్ తదితర దేశాలకు అమెరికా వందలమంది అక్రమ వలసదారులను తరలించింది. గ్వాటెమాలాకు పంపించేందుకు ఒక్కో వ్యక్తికి 4675డాలర్లు ఖర్చయినట్లు అంచనా. సాధారణ టికెట్ 853డాలర్లతో పోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ. యూఎస్ ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నడిపించే చార్టర్ ఫ్లైట్ టికెట్ ధర కంటే ఎక్కువ కావడం గమనార్హం. సీ-17 సైనిక విమానంలో మరింత అధికంగా అవుతున్నట్టు అంచనా.

## సైనిక విమానాల్లో?

ఈ ఆపరేషన్ కోసం అమెరికా రక్షణ శాఖ రెండు సీ-17, రెండు సీ-130ఈ మిలిటరీ ఎయిర్ క్రాఫ్టను వినియోగిస్తోంది. సీ-17 విమానానికి నిర్వహణ ఖర్చు గంటకు 21 వేల డాలర్లుగా అంచనా. సీ-130ఈ ఎయిర్ క్రాఫ్ట 68వేల నుంచి 71వేల డాలర్లుగా ఖర్చు కానుందట. ఈ లెక్కన సీ-17 విమానం 12 గంటల ప్రయాణానికి 2.52 లక్షల డాలర్లు అవుతుండగా, సీ-130ఈ అయితే 8.16 లక్షల డాలర్ల నుంచి 8.52 లక్షల డాలర్లు అవుతుంది.

ఐసీఈ డైరెక్టర్ టీ జాన్సన్ ఇటీవల వెల్లడించిన వివరాల ప్రకారం.. డిపోర్టేషన్ విమానాల ఖర్చు గంటకు 17వేల డాలర్లుగా పేర్కొన్నారు. 135మంది సామర్థ్యమున్న ఈ విమానంలో ఒక్కో అక్రమ వలసదారుడిని పంపించేందుకు గంటకు 630 డాలర్లు అవుతుందన్నారు. అయితే, ట్రంప్ బహిష్కరణ ఆపరేషన్ చేపట్టిన తర్వాత ఇందుకయ్యే ఖర్చుపై లెక్కలు వేయలేదని అమెరికా రక్షణశాఖ ఓ మీడియా సంస్థకు వెల్లడించింది. ఖర్చుతో సంబంధం లేకుండా.. ప్రాధాన్యక్రమంలో అక్రమ వలసదారులను వేగంగా తరలించే లక్ష్యంతోనే అధికారులు పనిచేస్తున్నట్టు తెలుస్తోంది.





# చంద్రుడి రేసులో చైనా దూకుడు

చంద్రుడిపై అన్వేషణ రేసులో చైనా దూసుకెళుతోంది. అక్కడ దక్షిణ ధ్రువంపైకి నీటి అన్వేషణ కోసం స్మార్ట్ రోబోటిక్ ఫ్లయర్ డిటెక్టర్‌ను పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్టు కథనంలో ప్రచురించింది. బీజింగ్ చెందిన లూనార్ మిషన్లు భవిష్యత్తులో అక్కడ రీసెర్చి స్టేషన్లు ఏర్పాటు చేయడం కోసం అవసరమైన క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరిస్తున్నారు. 2026లో చేపట్టనున్న ఛాంగే-7 మిషన్లో ఈఫ్లయింగ్ రోబో డిటెక్టర్ తోపాటు భాగం కానుంది. దీంతోపాటు ఓ ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌ను పంపించనుంది. ఈ యాత్రలో జాబిల్లిపై గడ్డకట్టిన మంచు, అది ప్రయాణించిన మార్గాలను స్పష్టంగా గుర్తించడమే లక్ష్యం. ఇక ఈ మిషన్ దక్షిణ ధ్రువంపై ల్యాండ్ కావడం దాని సామర్థ్యాన్ని తెలియజేస్తుంది.

ఈ ప్రాజెక్ట్ డిప్యూటీ చీఫ్ డిజైనర్‌గా



వ్యవహరిస్తున్న టాంగ్ యూహువా మాట్లాడుతూ.. "చంద్రుడిపై గడ్డకట్టిన నీటిని విజయవంతంగా గుర్తించగలిగితే.. భూమిపై నుంచి అక్కడి నీటిని తరలించాల్సిన సమయం, ఖరీదును గణనీయంగా తగ్గిస్తుంది. దీంతో మానవ స్థావరాన్ని అక్కడ ఏర్పాటు చేయడం సాధ్యమవుతుంది. చంద్రుడి తర్వాత అంగారకుడిపై అన్వేషణను సులువు చేస్తుంది. ఇక స్మార్ట్ రోబో కఠినమైన ప్రదేశాల వద్ద కూడా ల్యాండ్ కాగలదు. మనిషి ఎత్తైన ప్రదేశం నుంచి దూకితే ఎలా కాళ్లను కొంచెం మడత పెడతారో ఇది కూడా అలాగే చేస్తుంది' అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు చీఫ్ డిజైనర్ వూ వెరెన్ మాట్లాడుతూ ఛాంగే-7 భారీ సవాళ్లను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. అది మైనస్ 100 డిగ్రీల పరిస్థితిలో కూడా తట్టుకొనేలా తయారు చేశారు. ఇక ఫ్లయింగ్ రోబో ఒక్కసారి గాల్లోకి ఎగిరితే డజన్ల కొద్దీ మైళ్లు ప్రయాణించగలదని సౌత్ చైనా మార్నింగ్ పోస్టు కథనంలో వెల్లడించింది. ఎగుడుదిగుడు ప్రదేశాలపై కూడా ఇది నడిచేందుకు వీలుగా దీనికి పలు కాళ్లు అమర్చారు. దీనిలో నాలుగు ఇంధన ట్యాంకులు ఉన్నాయి. చిన్న థ్రస్టర్లను కూడా అమర్చారు. దీంతో టేకాఫ్, ల్యాండింగ్ సులువుగా జరుగుతాయి. ఇప్పటికే చైనా సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. దానిలోకి వ్యోమగాములను పంపి ప్రయోగాలు కూడా చేపట్టింది.

# అణుబాంబు తయారీకి ఇరాన్ అన్వేషణ



ఇరాన్ ప్రభుత్వం అణుబాంబు తయారు చేయాలనుకోగానే.. దానిని సిద్ధం చేసేందుకు ఉన్న మార్గాలను అక్కడి శాస్త్రవేత్తల రహస్య యత్నాలు మొదలుపెట్టింది. ఈ విషయాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టినట్లు ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రచురిం చింది. దేశ నాయకత్వం నుంచి అణుబాంబు తయారీకి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే అందుబాటులో ఉన్న యురేనియం నిల్వలతో కొన్ని నెలల్లోనే దానిని సిద్ధం చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఇంటెలిజెన్స్ అధికారులు ఈ సమాచారాన్ని బైడెన్ అధికారంలో ఉన్నప్పుడే సేకరించారు. తాజాగా ఇప్పుడు ట్రంప్ కార్యవర్గంతో కూడా దీనిని పంచుకొన్నారు.

ఇటీవల సిరియా, పాలస్తీనా, లెబనాన్‌లో చోటుచేసుకొన్న పరిణామాలతో పశ్చిమాసియాలో ఇరాన్ పట్టు సడలిపోయింది. దానిని పరోక్ష బలగాలను ఇజ్రాయెల్, అమెరికా మద్దతుతో సిరియా తిరుగుబాటుదారులు అణచివేశారు. ఇజ్రాయెల్ క్షిపణి, వైమానిక దాడులతో ఆయుధ తయారీ సామర్థ్యం కూడా దెబ్బతింది.

మరోవైపు ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే ఇజ్రాయెల్‌లో నెతన్యాహును బలోపేతం చేశారు. ఇక ఇరాన్ కూడా బాంబుగ్రేడు, యురేనియంను ఉత్పత్తి చేసే దిశగా తన సెంట్రిఫ్యూజ్‌లో మార్పులు చేసి 60శాతం వరకు శుద్ధిచేస్తోందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ చెబుతోంది. పౌర అణు అవసరాల కోసం ఏ దేశం కూడా ఆ స్థాయిలో యూరేనియంను శుద్ధి చేయదని చెబుతున్నారు.

వాస్తవానికి ఒక అణుబాంబు తయారీకి 42 కిలోలు 90శాతం శుద్ధి చేసిన యూరినియం ఉంటే సరిపోతుంది. ప్రస్తుతం ఇరాన్ వద్ద 200 కిలోల మేరకు 60శాతం శుద్ధి చేసిన యురేనియం ఉంది. గతవారం ఇరాన్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ తమ అణు స్థావరాలపై దాడులు చేస్తే చాలా వేగంగా.. బలంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇది ఆలౌట్ వార్‌కు దారితీస్తుందని పేర్కొన్నారు.



ఐసీసీ అండర్-19 మహిళల వరల్డ్‌కప్ విజయంతో దేశం మొత్తం ఇప్పుడు తెలుగమ్మాయి గొంగడి త్రిషా రెడ్డి పేరు మార్మోగుతోంది. ఆ మెగా టోర్నీలో దూకుడైన బ్యాటింగ్‌తో పాటు జట్టుకు అవసరమైన సమయంలో కీలక వికెట్లు పడగొట్టి నమ్మదగ్గ ఆల్‌రౌండర్‌గా ముద్ర వేసుకుంది. ఈ సందర్భంగా ఒక ఇంట ర్వ్యూలో త్రిష మాట్లాడుతూ ఈ వరల్డ్‌కప్ మిషన్‌ను బీసీసీఐ గత ఏడాదిలోనే ప్రారంభించిందని తెలిపింది. మెగా టోర్నీకి ఎంపికైన జట్టులోని ప్రాబబుల్స్‌ను కుదించాక మిగిలిన బృందంలోని ప్రతి ఒక్క క్రికెటర్‌తో సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ విడివిడిగా మాట్లాడి మా నుంచి జట్టు ఏం ఆశిస్తోందో వివరంగా చెప్పారు. కొన్ని లక్ష్యాలను నిర్దేశించారు. వాటిని అందు కోవడానికి అనుసరించాల్సిన ప్రణా ళికలను ముందుంచారు. వారి మాటలు విన్నాక ఈ ఏడాది కాలం నా జీవితంలో ఎంత

## సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్..

# నమ్మకాన్ని నిలబెట్టా!

**- అమ్మానాన్నల త్యాగాల వల్లే ఈ స్థాయికి వచ్చా**

**- అండర్-19 వరల్డ్‌కప్ స్టార్ త్రిష**

ముఖ్యమైనదో అర్థమైంది. ఆ లక్ష్యాలను చేరుకునేందుకు మానసికంగా, శారీరకంగా, ఆట పరంగా నన్ను నేను మలుచుకున్నా. ఈ ప్రయాణంలో నాకు ఏ పనీ కష్టంగా అనిపించలేదు. సుదీర్ఘ కాలం టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలనేది నా ఆశయం. దీన్ని చేరుకోవాలంటే ఒక బలమైన పునాది వేసుకోవాలి. అందుకు ఈ వరల్డ్‌కప్‌ను సరైన వేదికగా భావించా. 2023 టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో నేను సభ్యురాలినే అయినా నాకు అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆడే అవకాశం రాలేదు. ఈసారి వరల్డ్‌కప్ మొదలయ్యే ముందు టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి నాకు ఈ విషయంలో ఒక స్పష్టమైన హామీ లభించింది. వారి నుంచి పూర్తి మద్దతు, స్వేచ్ఛ లభించడంతో నా పూర్తి శక్తి సామర్థ్యాలను ప్రదర్శిం చడానికి అవకాశం చిక్కింది. అవకాశాలు రానప్పుడు పడిన బాధ, పుట్టిన కసితో ఈ వరల్డ్‌కప్‌లో నేనేంటో రుజువు చేసు కోగలిగా. టీమ్ మేనేజ్‌మెంట్, జట్టు నాపైన ఉంచిన నమ్మకాన్ని నిల బెట్టినందుకు, నాకు అప్పగించిన బాధ్య తలను పరిపూర్ణంగా నిర్వర్తించి నందుకు సంతోషంగా ఉందని త్రిష తెలిపింది.

### మిథాలీ, ధోనీ నుంచి నేర్చుకున్నా

ఒత్తిడిలో బ్యాటింగ్, బౌలింగ్ చేయడాన్ని ఆస్వాదిస్తా. హైదరాబాద్ జట్టుకు ఆడుతున్నప్పట్నుంచే ఇది అలవర్చుకున్నా. నా ఆరాధ్య క్రికెటర్ మిథాలీ రాజ్‌పై ఉన్న అభిమానంతో ఆమె ఆటను నిశితంగా గమనించేదాన్ని. మైదానంలో మిథాలీ దృక్ప థం మిగిలిన క్రికెటర్లతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. అలానే ప్రత్యర్థులకు తగ్గట్టు మైదానంలో చురుగ్గా వ్యూహాలను మార్చే నైపుణ్యాలను ధోనీని చూసి నేర్చుకున్నా. ఈ రెండు అంశాలు నాపై తెలియని ప్రభావం చూపాయి. సాధ్యమైనంత త్వరగా పిచ్‌పై ఒక అంచనాకు వస్తే తర్వాత ఎలాంటి బౌలర్‌నైనా సులభంగా ఎదుర్కోవచ్చు అనేది నా నమ్మకం. ఆ విధంగానే ఆడడంతో ఈ టోర్నీలో నాకు ఏ బౌలర్ నుంచీ పెద్దగా ఇబ్బందులు ఎదురుకాలేదు.

### ఆ ఇద్దరి త్యాగాల వల్లే..

నా క్రికెట్ ప్రయాణంలో నాన్న (రామిరెడ్డి) కష్టం ఎంత ఉందో, అమ్మ (మాధవి) శ్రమ కూడా అంతే దాగి ఉంది. వారిద్దరి త్యాగాలతోనే ఈ స్థాయికి రాగలిగా. ఒక అమ్మాయి క్రీడల్లో ఈ స్థాయికి చేరిందంటే అందులో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైనది. కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో ముున్ముందు మరిన్ని విజయాలు సాధిస్తానని త్రిష నమ్మకం వ్యక్తం చేసింది.




### ఛాంపియన్స్ ట్రోఫీ..

# హాట్‌కేకుల్లా టీమిండియా మ్యాచ్‌ల టికెట్లు

ప్రతిష్ఠాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి సమయం దగ్గర పడుతోంది. ఈ నెల 19 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని దేశాలు తమ జట్లను ప్రకటించాయి. ఫిబ్రవరి 11 వరకు టీమ్‌లో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు. మరోవైపు, ఈ టోర్నీలో భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయి లోనే జరగనున్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్, 23న పాకిస్థాన్, మార్చి 2న న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. భారత్ ముందంజ వేస్తే తొలి సెమీ ఫైనల్ కూడా దుబాయిలోనే జరుగుతుంది. ఈ క్రమంలో భారత్ మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను సోమవారం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. సాధారణ స్టాండ్ టికెట్ల ప్రారంభ ధర యూఏఈ దిర్హమ్‌లు 125 (సుమారు రూ.2,965)గా నిర్ణయించారు. టీమ్ ఇండియా ఆడే మ్యాచ్‌ల టికెట్లన్నీ హాట్‌కేకుల్లా నిమిషాల్లోనే అమ్ముడుపోయాయి. టికెట్స్ దక్కించుకున్నవారు ఆనందం వ్యక్తంచేయగా.. దక్కనివారు నిరాశ చెందారు.

### భారత్, పాక్ మ్యాచ్.. టికెట్లు గంటలోనే

భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రెట్టింపు ధర చెల్లించైనా టికెట్లు దక్కించుకోవడానికి అభిమానులు ఏమాత్రం వెనకాడరు. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి మెగా టోర్నీలో మ్యాచ్ అంటే టికెట్ల డిమాండ్ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దుబాయ్ స్పోర్ట్స్ సిటీ క్రికెట్ స్టేడియం సామర్థ్యం 25,000 కాగా.. భారత్, పాక్ మ్యాచ్ టికెట్ల కోసం ఆన్‌లైన్‌లో సుమారు 1,50,000 మంది పోటీపడినట్లు సమాచారం. చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. భద్రతా కారణాలరీత్యా పాక్ వెళ్లడానికి టీమ్ ఇండియా నిరాకరించింది. దీంతో టోర్నీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహిస్తున్నారు. భారత్ ఆడే లీగ్ మ్యాచ్‌లతోపాటు సెమీ ఫైనల్, ఫైనల్ (క్వాలిఫై అయితే) దుబాయిలోనే నిర్వహిస్తారు. మార్చి 9న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

# అభిషేక్ రూపంలో టీమిండియాకు మరో సెహ్వాగ్

### హర్భజన్ ప్రశంసలు

టీమ్ ఇండియా యువ బ్యాటర్ అభిషేక్ శర్మ పై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. అభిషేక్‌ను త్వరలో టెస్టుల్లోనే చూస్తామని, అతడి రూపంలో టీమ్ ఇండియాకు మరో వీరేంద్ర సెహ్వాగ్ లాంటి డ్యాషింగ్ ఓపెనర్ దొరికాడని భజ్జీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టీ20లో అభిషేక్ (135, 54 బంతుల్లో 7 ఫోర్లు, 13 సిక్సులు) సంచలన ఇన్నింగ్స్‌తో వీరవిహారం చేశాడు. ఎడాపెడా సిక్స్‌లు బాదుతూ 17 బంతుల్లో హాఫ్ సెంచరీ, 35 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. ఈ క్రమంలోనే టీ20ల్లో భారత తరపున అత్యధిక సిక్సులు, అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ నేపథ్యంలో అభిషేక్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది.

అభిషేక్ శర్మను త్వరలో మనం టెస్టు జట్టులోనూ చూస్తాం. అతను టెస్టుల్లో కూడా దూకుడుగా ఆడగలడు. రంజీ ట్రోఫీలో పంజాబ్‌కు కెప్టెన్గా ఉన్నాడు. అభిషేక్ తనదైన రోజున చెలరేగి ఆడి మ్యాచ్ గమనాన్నే మార్చేస్తాడు. గతంలో వీరేంద్ర సెహ్వాగ్, వివ్ రిచర్డ్స్.. ప్రస్తుతం ట్రావిస్ హెడ్ ఇలాగే దూకుడుగా ఆడుతున్నారు. ఇలాంటి ప్లేయర్లే ఆటను ముందుకు తీసుకెళతారు. త్వరలో అభిషేక్‌కు టెస్టు క్రికెట్లో అవకాశం దక్కనుంది. టెస్టుల్లో విధ్వంసక ఆటతీరుతో ప్రత్యర్థి చేతుల్లోంచి మ్యాచ్‌ని లాగేసుకునే సెహ్వాగ్ లాంటి మరో క్రికెటర్ ఎల్లప్పుడూ అవసరం. అలాంటి సత్తా అభిషేక్ శర్మకు ఉందని హర్భజన్ వివరించాడు.

అభిషేక్ మెరుపు ఇన్నింగ్సులు ఆడటంతోపాటు అప్పుడప్పుడు తనలోని స్పిన్ నైపుణ్యాన్ని బయట పెడుతున్నాడు. ఇంగ్లాండ్ ఐదో టీ20లో అభిషేక్ మెరుపు శతకంతోపాటు ఒక ఓవర్ బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టాడు. హర్భజన్ సింగ్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ అతడికి కొన్ని




సూచనలు చేశాడు. అభిషేక్‌లో మంచి లెగ్ స్పిన్నర్ దాగి ఉన్నాడని, బ్యాటింగ్ మీదే కాకుండా బౌలింగ్ నైపుణ్యాలు కూడా మెరుగుపర్చుకోవాలన్నాడు. అభిషేక్‌లో మంచి స్పిన్నర్ దాగి ఉన్నాడు. ఎలాగూ బ్యాటింగ్ సాధన చేస్తాడు. ఆ విషయంలో మరింత ఎదుగుతాడు. కానీ, బౌలర్ గా మాత్రం ఇది సరిపోదు. అతడు చాలా ప్రాక్టీస్ చేయాలి. లెఫ్టార్మ్ స్పిన్నర్గా ఎదిగే నైపుణ్యాలు అతడిలో ఉన్నాయి. అతడిలో కష్టపడేతత్వం ఎక్కువ అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.

### ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడతాడా.. లేదా?



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడా? లేదా? అన్న సందిగ్ధత కొనసాగుతోంది. ఆస్ట్రేలియాలో సిడ్నీ టెస్టులో వెన్ను నొప్పితో ఇబ్బంది పడిన బుమ్రా... ఇంగ్లాండ్‌తో టీ20, వన్డే సిరీస్లకు దూరమయ్యాడు. గత కొంతకాలంగా విశ్రాంతిలో ఉన్న బుమ్రా ఆదివారం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)కి చేరుకున్నాడు. బుమ్రా గాయం, ఫిట్‌నెస్‌పై ఎన్సీఏలో పరీక్షలు నిర్వహించనున్నారు. వైద్యుల నివేదిక ఆధారంగా బుమ్రాపై సీనియర్ సెలెక్షన్ కమిటీ నిర్ణయం తీసుకోనుంది. ఈనెల 11లోపు ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో మార్పులు చేసుకునే అవకాశం ఉండటంతో బుమ్రా ఫిట్నెస్ నివేదికపై ఉత్కంఠ నెలకొంది.

# నా దృష్టిలో కలిస్ అత్యుత్తమ క్రికెటర్

### ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్

ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ ఎవరు.. అని అడిగితే చాలామంది సచిన్ టెండూల్కర్, ముత్తయ్య మురళీధరన్, వివి రిచర్డ్స్, గ్యారీ సోబర్స్, విరాట్ కోహ్లి వంటి దిగ్గజ ఆటగాళ్ల పేర్లు చెబుతారు. లేకపోతే తమ దేశానికి ప్రాతినిధ్యం వహించిన గొప్ప ఆటగాళ్లను అత్యుత్తమ క్రికెటర్‌గా భావిస్తారు. కానీ, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రం పైన పేర్కొన్న వారెవరి పేర్లను బెస్ట్ ప్లేయర్‌గా పరిగణించలేదు. అలా అని ఆసీస్ మాజీ క్రికెటర్ అలెన్ బోర్డర్, డాన్ బ్రాడ్‌మన్ పేర్లు కూడా చెప్పలేదు. దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్‌ను అత్యుత్తమ క్రికెటర్‌గా భావిస్తున్నట్లు పాంటింగ్ పేర్కొనడం విశేషం.

జాక్వెస్ కలిస్ అత్యుత్తమ క్రికెటర్. మిగతా వారందరి సంగతి నాకు తెలియదు.



నా వరకు అతనే ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్. కలిస్ గణాంకాలు చూడండి. టెస్టుల్లో 13,000 పరుగులు, 45 సెంచరీలు, 300 వికెట్లు. మిగతా వారు తమ కెరీర్లో బ్యాటింగ్‌లో లేదా బౌలింగ్‌లో అత్యుత్తమ గణాంకాలను కలిగి ఉండవచ్చు.. కలిస్ మాత్రం ఈ రెండింటిని కలిగి ఉన్నాడు. స్లిప్స్‌లో అతను అసాధారణ ఫీల్డర్. అయితే అతనికి తగినంత గుర్తింపు దక్కలేదు. ఎందుకంటే కలిస్ ఎక్కువగా మాట్లాడడు. అది అతని వ్యక్తిత్వం. అతడిని మీడియా ఎప్పుడూ హైలైట్ చేయలేదని పాంటింగ్ వివరించాడు.

కలిస్ తన 19 ఏళ్ల సుదీర్ఘ కెరీర్లో టెస్టులు, వన్డేల్లో ఎన్నో రికార్డులు సాధించాడు. 166 టెస్టులు ఆడిన ఈ దక్షిణాఫ్రికా ఆల్రౌండర్ 13,289 పరుగులు చేశాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో కలిస్‌ది మూడో స్థానం. సచిన్ (15,921 పరుగులు), పాంటింగ్ (13,378 పరుగులు) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. వన్డేల్లోనూ కలిస్‌కు అద్భుతమైన రికార్డు ఉంది. 328 మ్యాచ్‌లు ఆడి 11,579 రన్స్ సాధించాడు. అంతే కాకుండా 519 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 338 క్యాచ్‌లు అందుకున్నాడు.


బ్లో అప్

## సింప్లిసిటీ.. ప్రభాస్ స్టయిల్!



ప్రభాస్ ఇన్‌స్టా అకౌంట్‌పై నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రభాస్ అంత పెద్ద స్టార్ అయినప్పటికీ సింపుల్‌గా ఉంటాడు. స్టార్డమ్ అతనికి పట్టదు. సోషల్ మీడియాపై ఆసక్తి ఉండదు. ఇన్‌స్టా పోస్టులు షేర్ చేసేది కూడా ఆయన కాదు. ఈ సీక్రెట్ చెప్పి అందరినీ నిరాశ పర్చినందుకు క్షమించండి. అతడికి చిన్న చిన్న ఆనందాలంటేనే ఇష్టం. ఫామ్ హౌస్‌లో సంతోషంగా ఉంటాడు. మొబైల్ పనిచేయని ప్రాంతానికి వెళ్దామంటాడు. టాప్‌స్టార్‌గా ఉండి చిన్నచిన్న ఆనందాలు కోరుకోవడం చూసి ఒక్కోసారి ఆశ్చర్యపోతాను". ఇదే పృథ్వీరాజ్ దర్శకుడు రాజమౌళిపైనా ప్రశంసలు కురిపించాడు. "బాహుబలి' తర్వాతే హిట్ సినిమాలకు సీక్వెల్స్ మొదలైనట్టు. అంతకుముందు కొన్ని సినిమాల సీక్వెల్స్ వచ్చినా.. 'బాహుబలి 2' రికార్డుస్థాయిలో విజయం సాధించడంతో సీక్వెల్స్‌పై ఆసక్తి బలపడింది. 'పుష్ప 2' కూడా సూపర్ సక్సెస్ కావడం.. త్వరలోనే 'సలార్'కు సీక్వెల్ రానుండటం ఇందులో భాగమే"

ప్రస్తుతం పృథ్వీరాజ్ సుకుమారన్ 'లూసిఫర్: ఎంపురాన్'తో బిజీగా ఉన్నారు. మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వచ్చిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ లూసిఫర్.. మలయాళంతోపాటు తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'లూసిఫర్ 2: ఎంపురాన్ (రాజు కన్నా గొప్పవాడు) పేరిట ప్రీక్వెల్ కమ్ సీక్వెల్‌ను రూపొందించారు. మార్చి 27న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.

## 7న.. ఓటీటీకి 'గేమ్ ఛేంజర్'

రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా విడుదలైన సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఫిబ్రవరి 7నుంచి అందుబాటులోకి రానుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఇది స్ట్రీమింగ్ కానుంది. రామ్‌చరణ్ సరసన కియారా అద్వానీ నటించిన చిత్రంలో పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భారీ వ్యూస్‌ని సాధించాయి.

కథేంటంటే రామనందన్ (రామ్‌చరణ్) ఐపీఎస్ అధికారి. కాలేజీలో తను ప్రేమించిన దీపిక (కియారా) కోసం వ్యక్తిత్వాన్ని మార్చుకుంటాడు. తనలో కోపాన్ని తగ్గించుకుంటాడు. ఆమె కోసమే ఐపీఎస్ నుంచి ఐఏఎస్ అవుతాడు. విశాఖ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోగానే మినిస్టర్ బొబ్బిలి మోపిదేవి (ఎస్‌జె సూర్య), అతని గ్యాంగ్‌తో యుద్ధం మొదలవుతుంది. అభ్యుదయ పార్టీకి చెందిన మోపిదేవి తండ్రే ముఖ్యమంత్రి సత్యమూర్తి (శ్రీకాంత్). పదవుల కోసం ఆరాటపడే మోపిదేవి.. ముఖ్యమంత్రి పదవి కోసం ఎలాంటి ఎత్తులు వేశాడు? అడ్డొచ్చిన ఐఏఎస్ అధికారి రామనందాన్ని అధికార బలంతో ఏంచేశాడు? సమర్థుడైన రామనందన్.. మోపిదేవికి ఎలాంటి బదులిచ్చాడు? అభ్యుదయ పార్టీ అప్పన్న (రామ్‌చరణ్), పార్వతి (అంజలి)తో రామనందానికున్న సంబంధమేమిటన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!





## ఆ క్రెడిట్ బుజ్జిదే..!

తమ పెళ్లి ప్లానింగ్ విషయంలో క్రెడిట్ అంతా శోభితదేనంటూ కొనియాడారు నాగచైతన్య. ఆమెకు తెలుగు నేటివిటీ అంటే ఇష్టమన్నారు. 'తండేల్ ప్రచారంలో భాగంగా నాగచైతన్య నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమా విశేషాలతోపాటు పెళ్లి జ్ఞాపకాలు పంచుకున్నారు. "సంస్కృతి, సంప్రదాయాలను శోభిత ఫాలో అవుతుంది. మా వెడ్డింగ్‌కు సంబంధించి ప్రతిదీ ఆమె డిజైన్ చేసింది. కుటుంబంతో కలిసి ఆనందించిన క్షణాలు ఎప్పటికీ పదిలం" అన్నారు.

'తండేల్' గురించి మాట్లాడుతూ... "ఈ సినిమా చాలా సహజంగా ఉంటుంది. కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. ఇందులోని ప్రేమకథ అద్భుతం. నిజమైన ప్రేమలో ఉండే పెయిన్ తండేల్‌లో చూస్తారు" అన్నారు. "శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొందరు మత్స్యకారుల జీవితాల్లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా రాసిన కథతో సినిమా రూపొందింది. జాలర్ల కష్టాలు, వారి జీవన విధానం ప్రేక్షకులకు చూపించబోతున్నాం. నా దృష్టిలో వారే రియల్ హీరోలు' అన్నారు. దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన చిత్రంలో తండేల్ రాజుగా నాగచైతన్య కనిపించనున్నారు. హీరోయిన్‌గా సాయిపల్లవి సందడి చేయనుంది. తండేల్ 7న థియేటర్లకు వస్తోంది.

## అందుకే.. ఆలస్యం

హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కిన 'క్రిష్' సిరీస్ సినిమాలు మంచి ప్రేక్షకాదరణతో బాక్సాఫీస్‌వద్ద వసూళ్ల వర్షం కురిపించాయి. ఇప్పటికే విడుదలైన మూడుభాగాలు భారీ విజయాన్ని అందుకోగా నాలుగో భాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని ఆలస్యానికి కారణాన్ని తాజాగా దర్శకుడు రాకేష్ రోషన్ వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఈ చిత్రాన్ని 12 ఏళ్ల నుంచి తెరకెక్కించలేక పోతున్నట్టు చెప్పారు. "క్రిష్ 4 కోసం ప్రేక్షకులు ఎంతోకాలంగా ఎదురు చూస్తు న్నారు. కానీ, మేము ఎంత ప్రయత్నించినా బడ్జెట్ సమకూరడం లేదు. అందుకే ఇది ఆలస్యమవుతోంది.నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్ తీయాలి. ఒకవేళ నేను బడ్జెట్ తగ్గించాలని చూస్తే..ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుంది. అంతేకాదు.. ప్రస్తుతం ప్రపంచం చాలా చిన్నదిగా మారిపోయింది. అరచేతిలో ఉండే సెల్‌ఫోన్లో మొత్తం తెలిసిపోతోంది. ఈ రోజుల్లో పిల్లలు కూడా ఎంతోమంది సూపర్‌హీరోల చిత్రాల ను చూస్తున్నారు. అలాంటప్పుడు మనం చిన్న తప్పు చేసినా వారినుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే మరింత జాగ్రత్తగా దీన్ని తీయాలి. హాలీవుడ్‌లో సూపర్ హీరో డ్రామాలు భారీ బడ్జెట్‌తో రూపొందిస్తారు. అది మనకు సాధ్యం కాదు. అంత ఖర్చులు భరించలేం. వారు రూ.1000తో సినిమా తీస్తే.. మనం అదే సినిమాను రూ.4కు తీయాలి. నిర్మాతలు బడ్జెట్‌పై కాకుండా మంచి కథలపై దృష్టి పెట్టాలి" అని దర్శకుడు రాకేష్ రోషన్ చెప్పారు. ఇక క్రిష్ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.

## అలా.. ఛాన్స్ వచ్చింది

హీరోయిన్ పూజాహెగ్డే గతేడాది ఏ సినిమాలోనూ కనిపించలేదు. ఆ లోటును భర్తీ చేసేలా ప్రస్తుతం వరుస చిత్రాల షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. షాహిద్‌కపూర్ సరసన ఆమె నటించిన బాలీవుడ్ మూవీ 'దేవా' జనవరి 31న విడుదలకాగా, మరికొన్ని సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయి. 'దేవా' ప్రమోషన్స్ కోసం స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొని వాటిగురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.. "రెట్రో'లో నేను విభిన్నమైన పాత్ర పోషించా. ఆ పాత్ర దక్కడానికి కారణం గతంలో నేను నటించిన 'రాధేశ్యామ్' చిత్రం. దర్శకుడు కార్తిక్ సుబ్బరాజుకు అందులోని నా ఎమోషనల్ సీన్స్ నచ్చాయి. 'రెట్రో'లోనూ ఎమోషనల్ సీన్స్ ఎక్కువగా ఉండడంతో నన్ను హీరోయిన్‌గా ఎంపిక చేశారు" అని చెప్పారు. సూర్య హీరోగా రూపొం దుతున్న చిత్రమిది. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన సినిమాలో సూర్య ముపు పెన్నడూ చూడని పవర్ఫుల్ లుక్ కనిపించనున్నారు. మే1న సినిమా విడుదల కానుంది.

విజయ్‌తో మరోసారి కలిసి నటించడం గురించి పూజా మాట్లాడుతూ.. "బీస్ట్'లో సందడి చేసిన విజయ్, పూజా మళ్లీ ఎప్పుడు కలిసి నటిస్తారా? అని ప్రేక్షకులు ఎదురుచూశారు. ఆ చిత్రంలోని 'అరబిక్ కుతు' పాట ప్రభావం అలాంటిది మరి. విజయ్ ఆఖరి చిత్రం 'జన నాయగన్'లో నేను భాగంకావడం ఆనందంగా ఉంది. ఆయన లాస్ట్ మూవీ అని తెలియగానే ఏం ఆలోచించకుండా వెంటనే నటించేందుకు అంగీకరించా" అని తెలిపారు. ఈ చిత్రానికి హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ గత కొంతకాలంగా రాజకీయాల్లో బిజీగా ఉంటున్న విషయం తెలిసిందే. ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో 'తమిళగ వెట్రి కళగం' అనే పార్టీని ఆయన స్థాపించారు.

